teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు...
తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 147 | ఛీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | శుక్రవారం | 21 నవంబర్ 2025 | పేజీలు : 08 | వెల ‘ 5

Published rom Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## జనసేన పార్టీ కీలక నిర్ణయం

తెలంగాణ స్థానిక ఎన్నికల్లో పోటీకి సన్నాహాలు
ఉమ్మడి జిల్లాల నాయకులతో రాష్ట్ర ఇంచార్జ్ సమీక్ష
పార్టీ విస్తృతి, బలోపేతానికి పిలుపు



02



### పార్టీ పిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంలో కీలక పరిణామం

కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లకు మళ్ళీ నోటీసులు
అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలి
స్పష్టం చేసిన అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్
కోర్టు ధిక్కార పిటిషన్ నేపథ్యంలో విచారణ ముమ్మరం
10 మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లు
ఇప్పటికే 8 మంది విచారణ పూర్తి

.. వివరాలు 2లో




# తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికల సందడి

## వారంలో షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం

### పంచాయతీ ఎన్నికలకు ముమ్మర సన్నాహాలు

మూడు దశల్లో పోలింగ్ ప్రణాళిక
కలెక్టర్లతో ఎన్నికల సంఘం సమావేశం
పకడ్బందీ నిర్వహణకు దిశానిర్దేశం
ఇద్దరు పిల్లల నిబంధన ఎత్తివేత
పెరిగిన ఆశావహుల సంఖ్య

2

స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. పోటీకి సిద్ధమవుతున్న నేతలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో రిజర్వేషన్లకు అనుగుణంగా పోటీకి ఏర్పాట్లు చేసుకుంటున్నారు.




## మావోయిస్టుల ఏరివేత ముమ్మరం

- కేంద్ర బలగాల ‘ముప్పేట దాడి’ వ్యూహం
- అగ్రనేతల లక్ష్యంగా ఎస్ఐబీ వ్యూహాలు
- దేవ్‌జీ, రాజిరెడ్డిపై కూంబింగ్
- మావోయిస్టు అగ్రనేతల హాజరుపై ఏపీ హైకోర్టులో నేడు విచారణ

02





### మహిళా జర్నలిస్టుల ఫిర్యాదుపై స్పందించిన మహిళా కమిషన్

నివేదిక అందించాల్సిందిగా డీజీపీకి కమిషన్ ఆదేశాలు
మహిళలపై ఆన్‌లైన్ దాడులు చేస్తే తప్పించుకోలేరు
మహిళా కమిషన్ అధ్యక్షురాలు నేరెళ్ల శారద

.. వివరాలు 2లో

## చేనేత కార్మికులకు సర్కార్ గుడ్‌న్యూస్

- రూ. 33 కోట్ల రుణమాఫీ నిధులు విడుదల
- ఆర్థిక శాఖ ఉత్తర్వులు జారీ
- లబ్ధిదారుల ఖాతాల్లో నేరుగా జమకు ఏర్పాట్లు
- చేనేత కార్మికులపై భారం తగ్గింపు లక్ష్యం
- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ధన్యవాదాలు






## ఇళ్ల కేటాయింపులో కాంగ్రెస్ పక్షపాతం

### భూపాలపల్లి జిల్లాలో పేద మహిళకు ఇందిరమ్మ ఇల్లు రద్దు

- ఎమ్మెల్యే ఆదేశంతో నిలిపివేత.. ఆర్టీఐ ద్వారా వెల్లడి
- నిజమైన లబ్ధిదారులకు అన్యాయం
- హైకోర్టును ఆశ్రయించిన బాధితురాలు
- కాంగ్రెస్ కార్యకర్తలకే కేటాయింపు..
- బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి విమర్శలు
- కొత్త ఇళ్లు కట్టి ఇవ్వాలని డిమాండ్

హైదరాబాద్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌లోని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ప్రసంగించారు. ఇళ్ల కేటాయింపులో కాంగ్రెస్ ప్రభుత్వం పక్షపాతం చూపిస్తోందని, నిజమైన లబ్ధిదారులకు అన్యాయం జరుగుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో కేటీఆర్ చేతుల మీదుగా హక్కు పత్రాలు పొందిన లబ్ధిదారులను సుమారు రెండేళ్లుగా ఇంట్లోకి పోనివ్వకుండా


మిగతా 2 లో

### ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో

## కేటీఆర్‌కు షాక్

### కేటీఆర్‌పై క్రిమినల్ కేసు నమోదుకు గవర్నర్ అనుమతి

విచారణకు అనుమతినిస్తు ఫైలుపై సంతకం
త్వరలోనే చార్జ్‌షీట్ దాఖలు చేయనున్న ఏసీబీ
ఒప్పందం లేకుండా రూ. 54.88 కోట్ల చెల్లింపులు, నిధుల బదిలీ



02

## కేసులు పెట్టడం తప్ప బీజేపీకి వేరే పనిలేదు

- ఫార్ములా ఈ కారు కేసుపై స్పందించిన కవిత
- ప్రతిపక్ష నేతలపై కుట్రపూరిత రాజకీయాలు
- చట్టం, న్యాయంపై తమకు నమ్మకం ఉందని వ్యాఖ్య

02





### కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలన నేపథ్యంలో..

## డిసెంబర్‌లో ప్రజా పాలన ఉత్సవాలు

సన్నాహాల్లో రాష్ట్ర సర్కార్

ప్రభుత్వ లక్ష్యాలను వివరించడమే ప్రధాన ఉద్దేశం
డిసెంబర్ 8, 9 తేదీల్లో ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్
విజన్ డాక్యుమెంట్-2047 విడుదల

02

### సిగాచి “ప్రమాదం” పరిహారంపై

## మాట తప్పిన ప్రభుత్వం

### హామీ నిలబెట్టుకోండి, లేదంటే ఉద్యమం చేస్తాం

సీఎంకు మాజీ మంత్రి హరీశ్ రావు బహిరంగ లేఖ
నాలుగు నెలలు గడిచినా అందని కోటి పరిహారం
లెక్కల్లో అవకతవకలు, దారుణ వైఫల్యం
8 మంది కార్మికులకు అందని డెత్ సర్టిఫికెట్లు
మానవత్వానికి అద్దం పట్టని యంత్రాంగం
హైకోర్టు నిలదీసినా చలనం లేదు
హరీష్ రావు తీవ్ర ఆరోపణలు



# తెలంగాణలో "స్థానిక సంస్థల" ఎన్నికల సందడి

హైదరాబాద్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): స్థానిక సంస్థల ఎన్నికలకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధమవడంతో గ్రామాల్లో ఎన్నికల సందడి మొదలైంది. పోటీకి సిద్ధమవుతున్న నేతలు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. గ్రామ పంచాయతీల పరిధిలో రిజర్వేషన్లకు అనుగుణంగా పోటీకి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. ఈ నేపథ్యంలో గురువారం అన్ని జిల్లాల కలెక్టర్లతో ఎన్నికల సంఘం సమావేశం నిర్వహించింది. పకడ్బందీగా ఎన్నికల నిర్వహణ చేపట్టాలని సూచించింది. దీంతో మరో వారంలో రోజుల్లో ఎన్నికల షెడ్యూల్ వచ్చే అవకాశం ఉందని తెలుస్తోంది. మొత్తం మూడు దశల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయానికి వచ్చిన విషయం తెలిసిందే. డిసెంబర్ 15వ తేదీ నుంచి 20వ తేదీలోపు ఎన్నికలు పూర్తయ్యేలా ప్రణాళికలు రూపొందిస్తున్నారు. కాగా, స్థానిక సంస్థల ఎన్నికలకు గత నెలలో నోటిఫికేషన్ ఇచ్చారు. మొదట ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ ఇచ్చారు. నామినేషన్లు తీసుకునే సమయంలోనే బీసీ రిజర్వేషన్లపై కోర్టు స్టే ఇవ్వడంతో రాష్ట్ర ఎన్నికల సంఘం ఆ ఎన్నికలను నిలిపివేసింది. ఈసారి అలాంటి పరిస్థితులు




రాకుండా జాగ్రత్త పడుతున్నారు. మరోవైపు గ్రామాల్లో పాలకవర్గాలు లేక దాదాపు 18 నెలలు గడుస్తున్న విషయం తెలిసిందే. ఇద్దరు పిల్లల నిబంధన కూడా ఎత్తివేయడంతో ఆశావహుల సంఖ్య పెరుగుతున్నట్లు సమాచారం.

# ఫార్ములా ఈ-కార్ రేసు కేసులో కేటీఆర్‌కు షాక్



హైదరాబాద్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫార్ములా ఈ-కార్ రేసు నిర్వహణలో రూ.55 కోట్లకు పైగా అక్రమాలు జరిగాయన్న కేసులో మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసుకునేందుకు తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అనుమతి ఇచ్చారు. ఈ మేరకు సెప్టెంబర్ 9న రాజ్‌భవన్‌కు ఏసీబీ ఫైలు పంపగా, రాష్ట్రపతి కార్యాలయం నుంచి న్యాయ నిపుణుల సలహా తీసుకున్న అనంతరం గవర్నర్ గురువారం ఉదయం కేటీఆర్‌పై విచారణకు అనుమతినిస్తున్నట్లుగా ఫైలుపై సంతకం చేశారు. ఈ తాజాగా పరిణామంతో కేటీఆర్‌తో పాటు మాజీ హెచ్ఎండిఏ చీఫ్ ఇంజినీర్ (ప్రాజెక్ట్స్) బీఎల్వీ రెడ్డి, మాజీ ప్రత్యేక అధికారి కిరణ్ కుమార్‌లపై ఏసీబీ త్వరలోనే చార్జ్‌షీట్ దాఖలు చేయనుంది. ఐఏఎస్ అధికారి అరవింద్ కుమార్, బీఎల్ఎన్ రెడ్డిలపై విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ ఇప్పటికే ప్రాసిక్యూషన్ అనుమతి ఇచ్చిన నేపథ్యంలో ఈ కేసు మరింత వేగం పుంజుకోనుంది. ఇప్పటికే ఇదే కేసులో కేటీఆర్ నాలుగు సార్లు ఏసీబీ విచారణకు కూడా హాజరైన విషయం తెలిసిందే.

**ఒప్పందం లేకుండా రూ.54.88 కోట్ల చెల్లింపులు**

2023 ఫిబ్రవరి 11న హైదరాబాద్‌లో జరిగిన ఫార్ములా ఈ-ప్రిక్స్ రేసుకు ఏస్ ఆటోమొబైల్స్ తో ఎలాంటి ఒప్పందం లేకుండానే రూ.54.88 కోట్లు చెల్లించారని అప్పటి మున్సిపల్ శాఖ మంత్రిగా పని చేసిన కేటీఆర్‌పై అభియోగాలు ఉన్నాయి. ఆర్థిక శాఖ, ఆర్‌బీఐ అనుమతి లేకుండా విదేశీ కంపెనీ ఫార్ములా ఈ ఆపరేషన్స్'కు నిధులు బదిలీ చేశారని హెచ్ఎండిఏ, గ్రీన్‌కో, ఫార్ములా ఈ సంస్థల మధ్య రహస్య ఒప్పందాలు చేసుకున్నట్లుగా ఏసీబీ ఆరోపిస్తోంది. ఈ పరిణామంతో బీఆర్ఎస్ నేతృత్వంలోని ఫార్ములా ఈ-కార్ రేసు వ్యవహారం మరోసారి రాష్ట్ర రాజకీయాల్లో హాట్ టాపిక్‌గా మారింది. కేటీఆర్‌పై చట్టపరమైన చర్యలకు రంగం సిద్ధమైంది.

# కేసులు పెట్టడం తప్ప బీజేపీకి వేరే పనిలేదు

హైదరాబాద్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): ఫార్ములా ఈ కార్ కేసులో కేటీఆర్‌పై చార్జిషీట్ వేసేందుకు గవర్నర్ అనుమతిచ్చిన సంగతి తెలిసిందే. ఈ విషయంపై తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు, కేటీఆర్ సోదరి కవిత స్పందించారు. బీజేపీ వాళ్లకు వాళ్ల మీద వీళ్లమీద కేసులు పెట్టడం తప్ప మరొక పనిలేదని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలు ఏవీ అమలు చేయలేదని వారికి బస్తీల్లో ముఖం చూపించుకునే అంత లేదన్నారు. కాబట్టి ప్రతిపక్షనేతలపై కేసులు పెట్టాలని చూస్తున్నారని చెప్పారు. కానీ ప్రజలు గమనిస్తారని చట్టం, న్యాయం అనేవి ఉన్నాయన్నారు. ఈ దేశంలో కుట్రపూరిత రాజకీయాలు జరుగుతున్నాయని చెప్పారు. దానికి ఈ రాష్ట్రంలోనే అనేక ఉదాహరణలు ఉన్నాయని తాను నంబర్ వన్ అయితే మిగితా వాళ్లు అంతా నంబర్ 2,3,4 అని వ్యాఖ్యానించారు.

# ఇళ్ల కేటాయింపులో కాంగ్రెస్ పక్షపాతం



మొదటి పేజీ తరువాయి

అడ్డుకున్నారు. తాజాగా, ఆ జాబితాను మొత్తం మార్చి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకే కేటాయించడం జరిగిందన్నారు. కేటాయింపుల సందర్భంగా ఒక్కొక్క లబ్ధిదారుడి నుంచి లక్ష రూపాయల మేరకు అవినీతి వసూలు చేసినట్లు గండ్ర వెంకటరమణా రెడ్డి ఆరోపించారు. ఈ అన్యాయాన్ని ప్రశ్నించడానికి వచ్చిన నిజమైన లబ్ధిదారులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పోలీసుల పర్యవేక్షణలో అరెస్టు చేసి, ధర్నాలను అడ్డుకోవడం దారుణమని ఆయన పేర్కొన్నారు.

**ఇందిరమ్మ ఇల్లు రద్దు.. ఆర్టీఐ ద్వారా అన్యాయం వెల్లడి**

భూపాలపల్లి జిల్లా, కొత్తపల్లి గ్రామానికి చెందిన జవ్వాజి సుమలత అనే పేద మహిళకు ఇందిరమ్మ ఇల్లు మంజూరైనప్పటికీ, ఆమె బీఆర్ఎస్ కార్యకర్త భార్య అనే ఆరోపణతో ఆ ఇంటిని కట్టుకోకుండా.. అసలు ప్రొసీడింగ్ కాపీ అందచేయకుండా రద్దు చేశారు. దీనిపై ఆమె ఆర్టీఐ ద్వారా సమాచారం కోరగా, స్థానిక ఎమ్మెల్యే ఆదేశంతో ఇల్లు మంజూరు చేయలేదని ఎంపీడీఓ సమాధానం ఇవ్వడం రాష్ట్ర ప్రభుత్వ పక్షపాతానికి నిదర్శనం. ఈ అన్యాయంపై బాధితురాలు సుమలత తెలంగాణ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. అన్యాయాన్ని కోర్టు తప్పక శిక్షిస్తుందని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు.

పాత జాబితాను మార్చి, తాము నిర్మించిన ఇళ్లను కాంగ్రెస్ కార్యకర్తలకే కేటాయించడాన్ని బీఆర్ఎస్ తీవ్రంగా ఖండిస్తోంది. చిత్తశుద్ధి ఉంటే ప్రభుత్వం కొత్త ఇళ్లను నిర్మించి, పేదలకు కేటాయించాలని మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి డిమాండ్ చేశారు.

# జనసేన పార్టీ కీలక నిర్ణయం

హైదరాబాద్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ జనసేన పార్టీ రాష్ట్ర నాయకత్వం కీలక నిర్ణయం తీసుకుంది. రాబోయే స్థానిక ఎన్నికల్లో పోటీ చేయాలని నిర్ణయించింది. గురువారం ఆ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్ నేమూరి శంకర్ గౌడ్ ఆధ్వర్యంలో ఉమ్మడి పది జిల్లాల నాయకులతో హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా శంకర్ గౌడ్ మాట్లాడుతూ రానున్న లోకల్ బాడీ ఎలక్షన్స్‌లో పోటీ చేసేందుకు నాయకులు సిద్ధం కావాలని కోరారు. ప్రజల సమస్యలపై, ప్రభుత్వం నుండి ప్రజలకు అందాల్సిన పథకాలపై ప్రజల పక్షాన నిలబడుతూ అందర్నీ కలుపుకొని పార్టీని విస్తృతస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్తూ ప్రజల పక్షాన నిలబడాలని నాయకులకి పిలుపునిచ్చారు. నాయకులు అందరూ కలిసి పార్టీని బలోపేతం చేయాలని కోరారు.



# మావోయిస్టుల ఏరివేత ముమ్మరం



తెలంగాణ బ్యూరో, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): మావోయిస్టుల ఏరివేతే లక్ష్యంగా కేంద్ర భద్రతా బలగాలు దండకారణ్య ప్రాంతాలను జల్లెడ పడుతున్నాయి. ఈ క్రమంలోనే తాజాగా మావోయిస్టు పార్టీ టాప్ లీడర్, మోస్ట్ వాంటెడ్ హిడ్మా, ఆయన భార్యతో సహా అంగరక్షకులు ఆరుగురు మృతి చెందిన విషయం తెలిసిందే. అయితే, ఈ నెల 28 నుంచి 30 వరకు దేశంలో మావోయిస్టుల ఏరివేత, ఆపరేషన్ కగార్, టెర్రరిస్ట్ దాడుల ఎజెండాతో ఆల్ ఇండియా డీజీపీల సమావేశం జరగబోతోంది. అప్పటి లోపే మావోయిస్టుల మాటే వినిపించకుండా చేసేందుకు కేంద్ర ప్రభుత్వం శరవేగంగా ముప్పేట దాడికి ప్లాన్ చేస్తోంది. ఇక మావోయిస్టు అగ్రనేతల లొంగుబాటే టార్గెట్‌గా తెలంగాణ ఎస్ఐబీ వ్యూహాలు రచిస్తోంది. మరోవైపు మావోయిస్టు పార్టీ మరో అగ్రనేత దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డిల కోసం ఏవోబీలో కూంబింగ్ ఆపరేషన్ ముమ్మరంగా కొనసాగుతోంది. అయితే, అనూహ్యంగా మావోయిస్టులు తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డిలను కోర్టులో ప్రవేశపెట్టాలని తెలంగాణకు చెందిన గంగాధర్ అనే వ్యక్తి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌లో ఈ నెల 18న పోలీసులు దేవ్‌జీ అలియాస్ తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డిలను నిర్బంధంలోకి తీసుకున్నారని పేర్కొన్నారు. అయితే, ఆ పిటిషన్ నేడు హైకోర్టు ధర్మాసనం ఎదుటకు విచారణకు రానుంది.

# చేనేత కార్మికులకు సర్కార్ గుడ్ న్యూస్

హైదరాబాద్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలోని చేనేత కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఈ మేరకు రుణమాఫీ కోసం రూ.33 కోట్ల నిధులను విడుదల చేస్తూ ఆర్థిక శాఖ గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. చేనేత జౌళి శాఖకు నిధులు విడుదల చేయడం పట్ల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. చేనేత కార్మికులపై ఉన్న అప్పులను తీర్చేందుకు తాజాగా విడుదలైన పూర్తి నిధులను వినియోగించనున్నారు. హ్యాండ్‌లూమ్స్, టెక్స్‌టైల్స్, అప్పారెల్ ఎక్స్‌పోర్ట్ పార్క్స్ కమిషనర్‌కు నిధులపై పూర్తి అధికారాలు ఇచ్చి లబ్ధిదారుల రుణమాఫీని వారి బ్యాంకు ఖాతాల్లో జమచేసే వెసులుబాటును కల్పించారు.

# పార్టీ పిరాయింపు ఎమ్మెల్యేల వ్యవహారంలో కీలక పరిణామం


హైదరాబాద్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల వ్యవహారంలో మరో కీలక పరిణామం చోటుచేసుకుంది. తాజాగా ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, దానం నాగేందర్‌లకు స్పీకర్ మరోసారి నోటీసులు ఇచ్చారు. ఈ సందర్భంగా అనర్హత పిటిషన్లపై అఫిడవిట్ దాఖలు చేయాలని స్పీకర్ స్పష్టం చేశారు. అయితే, గతంలో ఇచ్చిన నోటీసుకు ఆయన సమాధానం ఇవ్వడానికి సమయం కావాలని కోరడంతో దానం నాగేందర్ మరో నోటీసును స్పీకర్ నుంచి అందుకోబోతున్నట్లుగా తెలుస్తోంది. ఇదిలా ఉండగా తెలంగాణలో బీఆర్ఎస్ నుంచి గెలిచి కాంగ్రెస్‌లోకి పార్టీ మారిన 10 మంది ఎమ్మెల్యేలపై అనర్హత పిటిషన్లు దాఖలైన విషయం తెలిసిందే. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం మూడు నెలల్లో (అక్టోబర్ 31, 2025 నాటికి) విచారణ పూర్తి చేసి నిర్ణయం తీసుకోవాలని ఆదేశించిన నేపథ్యంలో అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఆ అనర్హత పిటిషన్లపై విచారణను ఇప్పటికే ప్రారంభించారు. అయితే, విచారణను మరింత ఆలస్యం చేస్తున్నారని ఆరోపిస్తూ విపక్ష బీఆర్ఎస్ నవంబర్ 17న సుప్రీంకోర్టులో స్పీకర్‌పై కోర్టు ధిక్కార పిటిషన్ దాఖలు చేసింది. దీంతో, ఈ వ్యవహారంలో స్పీకర్ వేగం పెంచారు. మరోవైపు, పార్టీ మారిన పది మంది ఎమ్మెల్యేల అనర్హత పిటిషన్లపై ఇప్పటివరకు ఎనిమిది మంది ఎమ్మెల్యేల విచారణ పూర్తయింది.

# మహిళా జర్నలిస్టుల ఫిర్యాదుపై స్పందించిన మహిళా కమిషన్



హైదరాబాద్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): తక్షణమే డీటైల్డ్ ఎంక్వైరీ చేసి వెంటనే నివేదిక సమర్పించాలని తెలంగాణ డీజీపీకి మహిళా కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద ఆదేశాలు జారీ చేశారు. విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు తీసుకోవాల్సిందిగా ఆదేశించారు. కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద తక్షణమే స్పందించిన తీరుపై మహిళా జర్నలిస్టులు సంతోషం వ్యక్తం చేశారు. మహిళల గౌరవం, భద్రత, స్వేచ్ఛాయుత అభిప్రాయ వ్యక్తీకరణను కాపాడటం తమ ప్రాధాన్యత అని నేరెళ్ల శారద స్పష్టం చేశారు. మహిళా జర్నలిస్టులపై జరుగుతున్న ఆన్‌లైన్ హరాస్‌మెంట్, బెదిరింపులు, అసభ్య వ్యాఖ్యలపై సమన్స్ జారీ చేశామన్నారు. ఈ విషయంలో మహిళా కమిషన్ ఎల్లప్పుడూ ముందుండి కఠిన చర్యలు తీసుకుంటుంది ఆమె వెల్లడించారు. మహిళలపై ఇలాంటి దాడులు చేస్తే తప్పించుకునే అవకాశం ఉండదని కూడా ఆమె హెచ్చరించారు. కాగాఆన్ లైన్ వేదింపులపైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ నవంబర్ 18న హైదరాబాద్ మహిళా జర్నలిస్టు బృందం మహిళాకమిషన్‌కు ఫిర్యాదు చేసింది.

# కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలన నేపథ్యంలో.. డిసెంబర్‌లో 'ప్రజా పాలన' ఉత్సవాలు



తెలంగాణ బ్యూరో, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తి చేసుకోబోతున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో డిసెంబర్ నెలలో భారీ స్థాయిలో ప్రజా పాలన ఉత్సవాలను నిర్వహించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధమైంది. ఈ నేపథ్యంలో సీఎం రేవంత్ రెడ్డి డిసెంబర్ 1 నుంచి జిల్లాల పర్యటన ప్రారంభించనున్నారు. నారాయణపేట జిల్లా మక్తల్ నుంచి మొదలుకానున్న ఈ పర్యటన డిసెంబర్ 7 వరకు కొనసాగనుంది. పర్యటనలో భాగంగా వివిధ జిల్లాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాల ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు నిర్వహించడంతో పాటు ప్రజా సభలలో సీఎం రేవంత్ రెడ్డి పాల్గొననున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ రెండు సంవత్సరాల పాలనను ప్రజలకు వివరించడం, సంక్షేమ-అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడమే ఈ పర్యటన ముఖ్య ఉద్దేశ్యం గా తెలుస్తోంది. ఇదిలా ఉండగా డిసెంబర్ 8 మరియు 9 తేదీల్లో హైదరాబాద్‌లో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనుంది. ఈ అంతర్జాతీయ సమ్మిట్‌లో తెలంగాణ విజన్ డాక్యుమెంట్-2047ని విడుదల చేయనున్నట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. రాష్ట్ర భవిష్యత్ అభివృద్ధి లక్ష్యాలను ప్రపంచ వేదికపై ప్రదర్శించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది.

# జిల్లా కలెక్టర్ ను అభినందించిన పరకాల శాసనసభ్యులు



వరంగల్ జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): దక్షిణ భారతదేశంలో జల సంరక్షణ కేటగిరి- 2లో వరంగల్ జిల్లాకు మొదటి స్థానం దక్కిన నేపథ్యంలో డిల్లీలో నిర్వహించిన కార్యక్రమంలో అవార్డు తో పాటు రూ. కోటి దక్కించుకొని అవార్డు స్వీకరించిన తరుణం లో గురువారం వరంగల్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదను అభినందించి శుభాకాంక్షలు తెలియజేస్తూ జిల్లాలో జల సంరక్షణ చర్యలను విజయవంతంగా చేపట్టి రాష్ట్రానికి ప్రతిష్ఠ తెచ్చారని ప్రశంసించారు.

# కోతకాలపు కృతజ్ఞతార్పణల పండుగ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



గీసుకొండ, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): గురువారం గీసుకొండ మండలం వంచనగిరి గ్రామంలోని తెలుగు బాపిస్టు చర్చిలో నిర్వహించిన కోతకాలపు కృతజ్ఞతార్పణల పండుగ కార్యక్రమంలో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి పాల్గొన్నారు. అనంతరం ప్రత్యేక ప్రార్థనలను నిర్వహించారు. ఈ సందర్భంగా చర్చ్ నిర్వాహకులు ఎమ్మెల్యేకి శాలువాతో ఘనంగా సన్మానించారు.

# మహిళల ఆర్థిక అభివృద్ధికే డెయిరీ ఏర్పాటు

## ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి





హనుమకొండ, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): గురువారం హనుమకొండ భవాని నగర్ లోని తన నివాసంలో పరకాల మహిళా పాల డైరీపై అధికారులు మరియు పరకాల మహిళా పాల ఉత్పత్తిదారుల సహకార సమాఖ్య లిమిటెడ్ కార్యవర్గ సభ్యులతో పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పరకాల మహిళా డెయిరీ విజయవంతంగా నిర్వహించేందుకు అధికారులు మరియు కార్యవర్గ సభ్యులు ప్రతి ఒక్కరూ అంకితభావంతో పని చేయాలని అన్నారు. మహిళలు తలుచుకుంటే సాధించలేనిది అంటూ ఏమీ లేదని, మహిళల ఆర్థికాభివృద్ధి చెందడం ద్వారా ఆ కుటుంబాలు ముందుకెళ్తాయన్నారు. మహిళలు ఐక్యమత్యంగా ఉండి అనేక రంగాలలో విజయవంతంగా ముందుకు వెళ్తున్నారని అన్నారు. మహిళలు పరస్పర సహకారంతో విజయవంతంగా నిర్వహిస్తున్న ములుకనూరు మహిళా డెయిరీ మహిళా శక్తికి నిదర్శనం అని అన్నారు. ములుకనూరు డెయిరీ మాదిరిగానే పరకాల మహిళా డెయిరీ కూడా రానున్న రోజుల్లో విజయవంతంగా నడవాలన్నారు. పాల డెయిరీ నిర్వహణకు పట్టుదలతో పని చేసి స్ఫూర్తిదాయకంగా నిలవాలన్నారు. డైరీలో సభ్యుల సంఖ్య పెరిగే విధంగా అవగాహన కల్పించాలన్నారు.

# రాజ్యాంగ అమలు దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**మాజీ సర్పంచ్ గుగ్గిళ్ళ సాగర్.. దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సమావేశం**



ములుగు, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): 1949 నవంబర్ 26న భారత రాజ్యాంగం ఆమోదించబడిందని, ఇట్టి దినోత్సవాన్ని విజయవంతం చేయాలని ములుగు మాజీ సర్పంచ్ గుగ్గిళ్ల సాగర్ కోరారు. దళిత, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో గురువారం ములుగు జిల్లా కేంద్రంలో ప్రజా సంఘాల ఛైర్మన్ ముంజాల భిక్షపతి అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన గుగ్గిల్ల సాగర్ మాట్లాడుతూ భారత దేశానికి నవంబర్ 26న రాజ్యాంగ రచన పూర్తి చేసుకొని ఆమోదించబడిందని అన్నారు. రాజ్యాంగ ఆమోద దినోత్సవాన్ని పురస్కరించుకొని ములుగు జిల్లా కేంద్రంలో ర్యాలీ నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో ఎం ఎస్పీ ములుగు జిల్లా అధ్యక్షులు మడిపెల్లి శ్యాం బాబు మాదిగ, తెలంగాణ ప్రజా సేన వ్యవస్థాపకులు బొమ్మ కంటి రమేష్ వర్మ, సిపిఐ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కుమ్మరి సాగర్, ఎం ఆర్ పి ఎస్ ములుగు జిల్లా నాయకులు రొంటాల భిక్షపతి, మరాఠీ అరవింద్, బొచ్చు సమ్మయ్య, చంటి సతీష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల తరపున పోరాడుతుంటే ప్రతిపక్ష నేతలపై విమర్శలా

## ప్రభుత్వ మాజీ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్




హనుమకొండ, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నందు ఆయన గురువారం రోజున తెలంగాణ తొలి ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, మాజీ ఐపీఎస్ అధికారి ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్‌తో కలిసి మీడియాతో మాట్లాడారు. దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ అన్నం పెట్టే రైతన్న ఆకలితో అలమటిస్తుంటే అన్నదాతల కన్నీరు తీర్చేందుకు తెలంగాణ వ్యాప్తంగా ఉన్న రైతాంగానికి అండగా ఉండేందుకు బీఆర్ఎస్ పార్టీ ప్రత్యేక కార్యాచరణ చేపట్టాం. మాజీ మంత్రివర్యులు హరీష్ రావు ఇటీవల ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఏనుమాముల మార్కెట్ యార్డును సందర్శించడం జరిగింది. బాధ్యత గల ప్రతిపక్షంగా పత్తి, వరి రైతుల కష్టాలను తెలుసుకోవడం జరిగింది. దయ్యాలు వేదాలు వల్లించినట్లు, దొంగే దొంగ అన్నట్లు ఇక్కడి చోటామోటా కాంగ్రెస్ నాయకులు, అడ్డీమార్ గుడ్డి దెబ్బలో గెలిచిన చోటా మోటా నాయకులు తమ ఉనికి కోసం రైతులకు మొఖం చాటేసి, రైతుల బాధలు వినని నాయకులు, నాలుగోడల మధ్య ప్రెస్ మీట్ పెట్టి, ఏనుగు వెళ్తుంటే ఏవో మొరిగినట్లు, ప్రజాధరణ కలిగిన హరీష్ రావుపై విమర్శలు చేస్తున్నారు. సిగ్గుండాలి, రాజకీయ పరిజ్ఞానం లేని మాటలు మాట్లాడుతున్నారు. వారి మాటలకు వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ప్రజలు నవ్వుకుంటున్నారు, మేధావులు ఆలోచించాలి. హవులా మాటలు, పిచ్చి కూతలు, హరీష్ రావు కాలిగోటికి సరిపోనివారి, ఆయన మోకాలు ఎత్తు లేని వారు కూడా మాట్లాడుతుంటే నియోజకర్గ ప్రజలు నవ్వుతున్నారు. నీకు ఓటు వేసినందుకు ప్రజలు బాధపడుతున్నారు. కూత వేటు దూరంలో ఉన్న బస్టాండ్ వద్దకు రా. నిన్న మొన్న చిరు వ్యాపారుల హక్కులను కాలరాశావు, అడ్డిమార్ గుడ్డిదెబ్బలో గెలిచావు, పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. శిలాఫలకాలు కూలగొట్టడం, పేర్లను తుడిచిపెట్టడం కాదు, నిన్ను గెలిపించిన చిరువ్యాపారుల పొట్టకొట్టడం కాదు, వారికి అండగా ఉండాలి, అన్యాయం చేయద్దు, వరదల సమయంలో పిచ్చి మాటలు, వరద బాధితులకు సాయం విషయంలో మిగిలిపోయిన అన్నం ఇవ్వమని అనడం వారిని అవమానపర్చడమే.. రాజేందర్ రెడ్డి నా మిత్రుడే సహనం కోల్పోకు, ప్రజలకు సేవ చేయ్, అడ్డిమార్ గుడ్డిదెబ్బలో గెలిచినవ్ ప్రజల పొట్టకొట్టకు, ప్రజా వ్యతిరేక చర్యలు చేపట్టకు రాజేందర్ రెడ్డి, ఎదిగితే ఒదిగి ఉండు రాజేందర్, ఆటో కార్మికులకు అండగా ఉండు, కల్యాణ లక్ష్మీ లబ్ధిదారులకు తులం బంగారం ఇవ్వండి, ఆరోగ్య శ్రీ చెల్లింపులు చేయండి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్ మెంట్ చెల్లింపులు చేయండి, ఇచ్చిన హామీలు నెరవేర్చమంటే చేయరు కానీ అడ్డూఅదుపు లేకుండా ఏది పడితే అది మాట్లాడితే మా లక్షల గొంతులు మాట్లాడుతాయి. ఆ గొంతుల గాలికి కొట్టుకుపోతావు రాజేందర్, రెండేళ్లు గడిచాయి, నగరంలోని గుడిసెవాసులను ఆదుక పట్టాలు ఇవ్వు, రెండు మూడు నెలలకోసారి ఇతర దేశాలు పోవడం ఇక్కడ దోచుకున్నది అక్కడ దాచుకోవడం కాదు రాజేందర్, ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చండి, బీసీల డిక్లరేషన్‌ను అమలు చేయండి, ఇక్కడి చోటా భాయ్, రేవంత్ అయిన బడేబాయిని కలిసి హామీల అమలుకోసం ప్రశ్నించడం, అడగడం చేయలేని మీరా మాట్లాడేది. పిచ్చి పిచ్చిగా మాట్లాడితే.. రాజేందర్ నీకు గతంలో ఉద్యమకారులు మహబూబాబాద్‌లో మహిమ గల రాళ్లతో ఏ విధంగా బుద్ధి చెప్పారో గుర్తు తెచ్చుకో రాజేందర్ రెడ్డి ఖబడ్దార్ రాజేందర్ రెడ్డి నోరు అదుపులో పెట్టుకో

ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలు అమలు చేయడం చేతకాక కాంగ్రెస్ నాయకులు కుట్రలు చేస్తున్నారు. ఎత్తులు, జిత్తులు కాంగ్రెస్ నాయకులు చేస్తున్నారు. ఈ చేష్టలకు నాయకుడు రేవంత్ రెడ్డి, దాన్నే రాజేందర్ రెడ్డి ఇక్కడ అమలు చేస్తున్నారు. తెలంగాణలోని 700 మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటే ప్రభుత్వం స్పందించడం లేదు. రైతుల తరపున బీఆర్ఎస్ పోరాడుతుంటే.. ఏసీ హాళ్లల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విమర్శలు చేస్తున్నారు. రాజేందర్ రెడ్డి, రేవంత్ రెడ్డి ఒకటి గుర్తుపెట్టుకోవాలి.. 2014కు ముందు పత్తిపంట పండించడంలో తెలంగాణ 10వ స్థానంలో ఉంటే కేసీఆర్ రైతు సంక్షేమ పథకాల కారణంగా నేడు 3వ స్థానంలో తెలంగాణ ఉంది. ఈ ఘనత కేసీఆర్ కి దక్కుతుంది. దిగుబడిని సైతం పెంచడం జరిగింది. మీకు తెలిసినవి బూతులు, అబద్ధాలు తప్ప పంటల గురించి కాదు. సీసీఐ 7 క్వింటాళ్ల నిబంధనకు కేసీఆర్ ఒప్పుకోలేదు. వడ్ల కొనుగోలు విషయమై కేసీఆర్ ఢిల్లీ ధర్నా చేశారు. పత్తి రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే.. ముఖ్యమంత్రి, మంత్రులు జూబ్లీహిల్స్ ఎన్నికల కోసం గల్లీల్లో తిరుగుతున్నారు. మళ్లీ జూబ్లీహిల్స్ గెలిచామని రాజేందర్ రెడ్డి అంటున్నారు.. ఎట్ల గెలిచారో అందరికి తెలుసు.. సీసీఐ నిబంధనలకు ఎలా ఒప్పుకున్నారు. బీఆర్ఎస్ కేటీఆర్, హరీష్ రావు పోరాటం వల్ల ప్రభుత్వంలో చలనం వచ్చింది. రాజ్యాంగం గురించి, రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీ మాట్లాడుతారు. కోదాడలో రాజేష్ అనే దళితుడిని సీఎంఆర్ఎఫ్ విషయంలో ప్రశ్నిస్తే పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగిస్తే చనిపోవడం ఇప్పటికీ ఆ రాజేష్ శవంతో స్థానికులు ఆందోళన చేస్తే ప్రభుత్వం స్పందించడం లేదు. హోం శాఖ మంత్రిగా రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి. పోలీసు ఆఫీసర్లపై ఎందుకు చర్యలు తీసుకోరు. ఎర్ర రాజశేఖర్ అనే దళిత యువకుడి తమ్ముడి కులాంతర వివాహం చేసుకుంటే.. రాజశేఖర్ ను కొట్టి కాలబెడితే ఇప్పటికీ చర్యలు లేవు, ఏం చేస్తున్నారు. కొండ సుష్మిత అనే మంత్రిగారి తనయ స్వయంగా ముఖ్యమంత్రి సన్నిహితుడు రోహిణ్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో ఆరోపణలు చేస్తే పోలీసులు ఎందుకు ఇప్పటి వరకు చర్యలు ఎందుకు తీసుకోరు. బెదిరింపులు, హత్యలు చేయడమే ఇందిరమ్మ పాలన ప్రజా పాలన ఆర్టీసీ ఉద్యోగులు ఒత్తిడిలో ఉన్నారు. ఆ కారణంగానే యాక్సిడెంట్‌లు అవుతున్నాయి. మొన్నటి చేవెళ్ల రోడ్డు ప్రమాదానికి కారణం ఈ రేవంత్ రెడ్డి కామారెడ్డి, చేవెళ్ల, వరంగల్, సరూర్ నగర్ పలు వేదికలుగా బీసీ, ఎస్సీ, యువత ఇలా డిక్లరేషన్ల పేరుతో ప్రజలను మోసం చేసింది కాంగ్రెస్ ప్రభుత్వం 7 వేల కోట్ల ఫీజు రీయంబర్స్‌మెంట్ బకాయిలకు నిధులు లేవు కానీ ప్రజాపాలన వారోత్సవాలకు నిధులు ఎలా వస్తాయి. రాజేందర్ రెడ్డి అప్పు అప్పు అంటున్నారు. కోట్ల ఎకరాలకు నీళ్లు తెచ్చారు. 29 మెడికల్ కాలేజీలు కట్టారు, 1000 గురుకులాలు ఏర్పాటు చేశారు. హైదరాబాద్ సహా అన్ని నగరాల్లో మౌలిక వసతులు, రైతుబంధు, అనేక సంక్షేమ పథకాలు అమలు చేశారు. మరీ కాంగ్రెస్ హయాంలో రెండేళ్లో 4 లక్షల కోట్ల అప్పులు చేశారు. వాటితో ఏం చేశారో చెప్పాలి. లక్షన్నర కోట్ల పెట్టుబడులు తెచ్చామని అన్నారు. రాజేందర్ రెడ్డి ఎక్కడ ఆ పరిశ్రమలు స్థాపించారో రాజేందర్ రెడ్డి చెప్పాలి. రేవంత్ రెడ్డి ఇప్పటికే జోకర్ అయ్యారు. రాజేందర్ రెడ్డి కూడా జోకర్ కావొద్దు. తప్పులు మాట్లాడొద్దు. 110 గురుకుల విద్యార్థులు చనిపోయారు, రైతులు, ఆటో డ్రైవర్లు చనిపోయారు. వారి మరణాలకు నైతిక బాధ్యత వహిస్తూ రేవంత్ రెడ్డి రాజీనామా చేయాలి. తెలంగాణ తొలి ఉపముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య గారు మాట్లాడుతూ నాయిని రాజేందర్‌రెడ్డికి అక్షరం ముక్క జ్ఞానం లేదు. రేవంత్ రెడ్డి తానా అంటే రాజేందర్ రెడ్డి తందాన అంటున్నారు. కేసీఆర్ ఇచ్చిన సంక్షేమ పథకాలు తప్ప ఈ రెండేళ్లలో కాంగ్రెస్ ప్రత్యేకంగా అమలు చేసి సంక్షేమ పథకాలు ఒక్కటి లేవు. కానీ గ్లోబెల్స్ ప్రచారంలో భాగంగా.. నిజానిజాలు తెలుసుకోకుండానే రాజేందర్ రెడ్డి మాట్లాడుతుండు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు గుండెమీద ఒట్టువేసుకొని రెండేళ్లలో చేసిన అభివృద్ధి ఎంతో శ్వేత పత్రం విడుదల చేయాలి. మీ కాంగ్రెస్ ఎమ్మెల్యేలే అభివృద్ధి నిధులు లేవని, వైద్య సేవలు అందడం లేదని బహిరంగగా మాట్లాడుతుంటే వినబడడం లేదా నాయిని రాజేందర్ రెడ్డి హరీష్ రావు మీద మాట్లాడడం అంటే సూర్యుడి మీద ఉమ్మువేయడమే నాయిని రాజేందర్ రెడ్డి దమ్ము ఉంటే కేసీఆర్ సూచనలు మేరకు హరీష్ రావు నాయకత్వంలో కట్టిన 24 అంతస్తుల భవనం వరంగల్ నగరంలో ఉంటే.. 80 శాతం పూర్తి అయితే ఇప్పటి వరకు ప్రజల ఆరోగ్యం కోసం నిర్మించిన దానిపై సమీక్ష చేయకపోవడం సిగ్గుచేటు వైద్యారోగ్య శాఖ మంత్రిగా హరీష్ రావు తెలంగాణ వైద్య రంగాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారు. ఎన్నో వైద్య సేవలను ప్రజలకు చేరువ చేశారు. సంక్షేమ పథకాల్లో కోతలు, ఆరోగ్య సేవలు అందక ప్రజలు చనిపోతుంటే ప్రభుత్వంలో సమీక్షలు ఉండవు. కానీ రాజకీయ విమర్శలు చేస్తారు. బుద్ధి ఉండాలి. ఘన్‌పూర్ నియోజకవర్గానికి సంబంధించిన ఉప్పుగల్ రిజర్వాయర్ ఉంటుంది. గతంలో 476 కోట్లతో ఆ రిజర్వాయర్ నిర్మాణాన్ని పూర్తి చేసేందుకు మా ప్రభుత్వం కృషి చేస్తే... కడియం శ్రీహరి ఇప్పుడు దాన్ని 1001 కోట్లకు దాదాపు 524 కోట్ల అంచనాలు పెంచి తన అనుచరుడుకి కాంట్రాక్టు పనులు ఇప్పించి అవినీతి తెరలేపాడు. ఆ పనులపై విచారణ చేపట్టాలి. దీని వెనక ఉన్న అవినీతిపై విచారణ చేపట్టాలి. 57 సార్లు రేవంత్ రెడ్డి ఢిల్లీకి పోయి ఒక్కనాడు రేవంత్ రెడ్డి ప్రజల సమస్యలపై కేంద్రాన్ని అడిగిన దాఖలాలు లేవు రైతులు, విద్యార్థులు, ఆటో డ్రైవర్లు , రోగులు చనిపోతే ఒక్కనాడు.. ఏ బాధిత కుటుంబంతో రేవంత్ రెడ్డి మాట్లాడారా.. న్యాయం చేశారా... వరి కొనుగోళ్లు పూర్తి స్థాయిలో చేపట్టడం లేదు. బోనస్ విషయంలో కడియం శ్రీహరి బోగస్ మాటలు మాట్లాడారు. సిగ్గుండాలి రేవంత్ రెడ్డి, ఆయన అనుచరులకు, 420 హామీలు, 6 గ్యారెంటీలు అమలు చేయనందుకు గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ప్రజలు కర్రు కాల్చి వాత పెడుతారు. కాంగ్రెస్ నాయకులు ఏ మొఖం పెట్టుకొని పంచాయతీ ఎన్నికలకు వెళ్తారని వారి అధిష్టాన్ని ప్రశ్నిస్తున్నారు. కేసీఆర్ హయాంలో చేసిన అప్పులపై తప్పుడు మాటలు మాట్లాడిన కాంగ్రెస్ నాయకులకు బీజేపీ రఘునందర్ రావు ప్రశ్న గొప్ప సమాధానం అవుతుంది... 2 లక్షల కోట్లు అప్పు అయితే.. దానికి రెట్టింపు 4 లక్షల కోట్ల ఆస్తులు, ఆదాయాన్ని తెలంగాణకు చేకూర్చడం జరిగింది. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా మసూద్, కార్పొరేటర్లు బొంగు అశోక్ యాదవ్, చెన్నం మధు, సంకు నర్సింగ రావు, సోదా కిరణ్, మాజీ కార్పొరేటర్లు కుసుమ లక్ష్మీనారాయణ, ఉడతల సారంగపాణి, నాయకులు పుష్ప, హరిరమాదేవి, పులి రజినీకాంత్, నయీమొద్దీన్, జానకి రాములు, శ్రీధర్, దేవమ్మ, సారిక, మహేందర్, రవీందర్ రావు, మహమూద్, చాగంటి రమేష్, అనిల్, సదాంత్, కోటిలింగం, వీపీ రెడ్డి, ఇస్మాయిల్, వినయ్, రాజు, పుల్లయ్య, మనోహర్, రామ్మూర్తి, జయరాం, శ్యామ్, సంజీవ్, రాజేష్, కనకరాజు, చందర్, ప్రశాంత్, ఆర్ కే నరేంద్ర, సందీప్, వినీల్ రావు, వీరస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల పై టిడిపి టిఆర్పి పార్టీల ధర్నా

## టిడిపి నియోజకవర్గ ఇంచార్జి ఎస్పీకే సాగర్

## తెలంగాణ రాజ్యాధికార పార్టీ జిల్లా అధ్యక్షుడు రవి పటేల్



భూపాలపల్లి, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): డబుల్ బెడ్ రూమ్ ఇల్లు రాణి పేద వర్గాల పక్షాన ధర్నా చేయడం జరిగింది. భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు అందించాలని గత పది సంవత్సరాల నుండి బిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీలూ పేద ప్రజలను మోసం చేస్తూనే ఉన్నారు. వారి ఆశను ఆసరాగా చేసుకుని ఓట్ల కోసమే వాళ్ళని వాడుకుని గద్దినేకుతున్నారు. రికార్డ్ తమ సొంతింటి కల నెరవేరడం కోసం రోడ్లమీద ధర్నాలు, రాస్తారోకలు చేస్తూనే ఉన్నారు. అయినా కూడా వారి కల సహకారం కావడం లేదని అన్నారు.గత ప్రభుత్వాన్ని గద్దధించి ప్రస్తుత ప్రజా పాలన అని చెప్పుకునే ప్రభుత్వాన్ని పెద్దనికి ఇస్తే అంతకుమించి, ఆకృత్యాలు చేస్తున్నారని కేవలం కాంగ్రెస్ కండువా కప్పుకున్న వారికి మాత్రమే ఇల్లు ఇస్తున్నారని, ఆశవాహులు ఆరోపించారు. వెంటనే అర్హులైన వీరందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని లేని ఎడల పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని, కలెక్టర్, ఎమ్మెల్యే వీరిని పిలిచి వారి పరిస్థితి తెలుసుకొని అర్హులైన వారికి కచ్చితంగా డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు చేయాలని ఎస్ పీ కే సాగర్ రవి పటేల్ డిమాండ్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఆర్పి జిల్లా నాయకులు సామల శ్రీలత, చంద్రశేఖర్, రోడ్డ శ్రీనివాస్, శ్రీకాంత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలు సకాలంలో లబ్ధిదారులకు అందాలి

## అన్ని శాఖల అధికారులు అంకితభావంతో పనిచేయాలి

## పార్లమెంట్ సభ్యులు, దిశా కమిటీ చైర్మన్ బలరాం నాయక్

ములుగు జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నిరంతర పర్యవేక్షణ చేయాలని మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు అండ్ దిశా కమిటీ ఛైర్మన్ పోరిక బలరాం నాయక్ తెలిపారు. గురువారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన దిశా కమిటీ సమావేశం

పోరిక బలరాం నాయక్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం నకు భద్రాచలం నియోజక వర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్, దిశ కమిటి మెంబర్ పూర్ణచందర్, జిల్లా అదనపు కలెక్టర్లు మహేందర్ జీ (రెవెన్యూ) పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ దిశా కమిటీ చైర్మన్ మాట్లాడుతూ జిల్లాలో వనరులు పుష్కలంగా ఉన్నాయని సద్వినియోగం చేసుకుని అభివృద్ధి సాధించాలని సూచించారు. జిల్లాలో పనిచేస్తున్న అన్ని శాఖల అధికారులు అంకిత భావంతో పనిచేస్తూ జిల్లా అభివృద్ధికి సహకరించాలని అన్నారు. జిల్లాలో చేపట్టే అభివృద్ధి పనులపై ఆయా శాఖల అధికారులు అంచనాలు తయారు చేసి సమర్పించిన పక్షంలో కేంద్రం నుండి నిధులు తేవడానికి సహకరిస్తానని, అధికారులు ఏజెన్సీ ప్రాంతంలో పనిచేయడం అదృష్టంగా భావించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ద్వారా రావాల్సిన అధికారులను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాబట్టుకొని ప్రజా ప్రతినిధులు అధికారుల సహకారంతో జిల్లాను

ప్రగతి పథంలో తీసుకెళ్తామని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రణాళిక ప్రకారం ప్రజల ప్రయోజనార్థం




అమలు చేసే ప్రతి పథకం గురించి ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అవి అర్హులైన లబ్ధిదారులకు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో కోల్డ్ స్టోరేజ్, గోదాం ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపించాలని సూచించారు. చేప పిల్లల పెంపకం పై జిల్లాలోని 67 సంఘాలకు అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలో కావాల్సిన చెక్ డ్యాముల ప్రతి వాదనలు పంపించాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవే 163 జంగాలపల్లి నుండి పసర ఫోర్ లైన్ పనులు ప్రారంభించాలని, జలగలంచ, కృష్ణాపురం, టేకులగూడెం బ్రిడ్జిల నిర్మాణం ప్రపోజల్స్ సమర్పించాలన్నారు. ఉపాధి హామీ పనులను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. భూభారతి దరఖాస్తుల పరిశీలనలో రాష్ట్రంలో జిల్లాను 3 వ స్థానంలో నిలిపినందుకు జిల్లా యంత్రాంగాన్ని ఈ సందర్భంగా అభినందించారు.

జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో జిల్లాను నాల్గవ స్థానంలో నిలిపినందుకు జిల్లా కలెక్టర్, సంబంధిత అధికారుల కృషిని అభినందించారు. ఇందిరమ్మ ఇండ్ల పురోగతిలో ఉన్న వివిధ సమస్యల పరిష్కారానికి అధికారులు సత్వర చర్యలు తీసుకోవాలని సూచించారు. క్షేత్ర స్థాయిలో అధికారుల సాంకేతిక సమస్యలను అధిగమించి పనులను జాప్యం చేయకుండా పూర్తి చేయాలని అన్నారు. విద్యుత్ అధికారులు తమ సిబ్బంది ని ప్రతి గ్రామంలోని సమస్యపై ఖచ్చితంగా అవగాహన కలిగి ఉండాలని, క్షేత్ర స్థాయి సిబ్బందికి అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలకు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్నారు. ఆర్.అండ్.బి కి సంబంధించి పనులను టెండర్ పూర్తి చేసి పనులు మొదలయ్యేలా చూడాలని అన్నారు. జిల్లాలో తండాల కు అవసరమైన చోట ప్రజలకు ఇబ్బందులకు గురి కాకుండా చిన్న చిన్న రిపేర్లు ఉంటే అత్యవసర పనులకు వాటిని సరిచేసి పనులను పూర్తి చేయాలని అన్నారు. భద్రాచలం ఎమ్మెల్యే నియోజకవర్గంలో పలు సమస్యలను దిశ కమిటీ చైర్మన్ దృష్టికి తెచ్చారు. ఈ సందర్భంగా భద్రాచలం నియోజక వర్గం శాసన సభ్యులు తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులపై సంబంధిత శాఖల అధికారులు గ్రామీణ ప్రాంతంలోని ప్రజలకు వివరించాలని అన్నారు. జిల్లాలో కొత్త అభివృద్ధి కార్యక్రమాల పనులను త్వరితగతిగా ప్రారంభించాలని అన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లోని పలు శాఖలలో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయడానికి చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. మాట్లాడుతూ సమావేశంలో చర్చించిన అంశాలపై సమగ్ర నివేదికలు తయారు చేయాలని అధికారులను ఆదేశించారు. సమస్యలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగాలని అధికారులను సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీఓ వెంకటేష్, డి ఆర్ డి ఓ శ్రీనివాస్ రావు, డి ఎస్ పి రవీందర్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇదేనా ప్రభుత్వ ప్రజా పాలన అంటే

## బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కటకం జనార్ధన్

## లబ్ధిదారుల పట్ల పోలీసులు, అధికారులు తీరును ఖండిస్తున్నాం

## దొంగలుగా, రహస్యంగా పంపిణీ చేసిన తీరు సిగ్గుచేటు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షుడు కటకం జనార్దన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి పట్టణంలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పంపిణీ కార్యక్రమంలో నిన్న ఏదైతే గతంలో ఎంపిక చేసిన లబ్ధిదారుల పట్ల పోలీస్ అధికారులు వ్యవహరించిన తీరు గాని, అధికారులు వ్యవహరించిన తీరును బిఆర్ఎస్ పార్టీ తరుపున ముక్తకంఠంతో ఖండిస్తున్నాం. లబ్దిదారులను పోలీస్ స్టేషన్ లో చెట్టు కింద నిల్చోబెట్టి వారిని దొంగలాగ, నేరస్థుడిలా ట్రీట్ చేయడాని ఖండిస్తున్నాం. గతంలో మా నాయకులు గండ్ర వెంకట రమణా రెడ్డి ఎంపికైన లబ్దిదారుల వివరాలను మున్సిపాలిటీ కార్యాలయంలో నోటీస్ బోర్డులో అంటించి ప్రజల అభ్యంతరాలను కోరిన తరువాత వాటిని పరిగణలోకి తీసుకున్న తరువాతనే లబ్ది దారులకు ఇళ్ళను కేటాయించడం జరిగింది. కానీ జిల్లా అడిషనల్ కలెక్టర్ మరియు హౌసింగ్ డిపార్ట్మెంట్, పిడి అధికారులు దొంగలాగా, రహస్యంగా పోలీస్ బందోబస్తు నడుమ




డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళను పంపిణీ చేయడం పనికిమాలిన చర్యగా పరిగణిస్తున్నాం. %ా1,ా2,ా%3 కేటగిరి జాబితా చేసి కూడా వాటిని విస్మరించి డబ్బులు తీసుకుని కాంగ్రెస్ నాయకులు ఇచ్చిన పేర్లను లబ్దిదారులుగా పరిగణలోకి తీసుకోవడాన్ని ప్రజలు చీదరించుకుంటున్నారని ఏద్దేవా చేశారు.ఇది చాలా బాధాకరమైన విషయం దీనికి పూర్తి బాధ్యత జిల్లా కలెక్టర్, జిల్లా అడిషనల్ కలెక్టర్, పీడీ, ఎమ్మెల్యే, మున్సిపల్ కమిషనర్ బాధ్యత వహించాలి. గతంలో ఎంపిక చేసిన లబ్దిదారులను తొలగించడం సిగ్గుచేటు. గతంలో ఎంపికైన లబ్ధిదారులలో అనర్హులను తొలగించి, అర్హులకు ఇవ్వాలి.కానీ ఏదో పెద్ద పని చేసిన, ఏదో గొప్ప పని చేసినం అని చెప్పుకుంటే దానిని ఎవరిని ఒప్పుకోరు. మీరు చేసిన ఈ తప్పిదం రానున్న ఎన్నికల్లో ప్రజలు మీకు బుద్ధి చెప్పుతారు. నిరుపేదలబ్దిదారుల పక్షాన పోరాడుతాం, కోర్టును ఆశ్రయించి న్యాయం జరిగే వరకు పోరాడతామని తెలియచేస్తున్నాం. ఈ సందర్భంగా చెపుతున్నాం అనర్హుల జాబితా ఇచ్చే దమ్ము మాకుంది, వారిని తొలగించి అర్హులైన వారికీ ఇచ్చే దమ్ము మీకు ఉందా,ప్రజలను వంచించే చర్యలను మానుకోవాలని బిఆర్ఎస్ పార్టీ తరుపున హెచ్చరిస్తున్నాం. ప్రజల పక్షాన మా నాయకులు గండ్ర వెంకట రమణా రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ పోరాడుతుంది.

# గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు

## జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి

మహబూబాబాద్ జిల్లా, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): 58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు వేడుకలను పట్టణంలోని గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా విద్యాశాఖ అధికారి దక్షిణామూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా నిర్వహించిన పోటీలలో పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానోత్సవం చేశారు. ఈ సందర్భంగా విద్యాధికారి దక్షిణామూర్తి మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలని అన్నారు. ప్రజలలో సామాజిక రాజకీయ వైజ్ఞానిక చైతన్యాన్ని తీసుకురావడంలో గ్రంథాలయాలు ఎంతో తోడ్పడుచున్నవి స్వాతంత్ర ఉద్యమంలోనే కాకుండాఅనేక ఉద్యమాలకు గ్రంథాలయాలు వేదికగా ప్రధాన పాత్ర పోషించినవి. మానసిక ఒత్తిడి నుంచి ఉపశమనం పొందేందుకు పుస్తక పఠనం అనేది చాలా మెరుగైన పరిష్కార మార్గమని అన్నారు. ఓ మంచి పుస్తకం ఓ మంచి మిత్రులతో సమానం పుస్తకానికి మిత్రునికి అంతటి సాపత్యముంది, సన్నిహిత్యం ఉంది సాహితీ బంధం ఉంది, మంచి మిత్రుడు అన్నవాడు స్నేహితుని అపకారం తలపెట్టడు, అలాగే పుస్తకం కూడా కీడు చేయదు, విలువల నేర్పిస్తుంది మార్గదర్శకంగా ఉంటుంది అన్నారు. విద్యార్థి దశలో చదివే పుస్తకాలే జీవితాన్ని నడిపిస్తాయని పిల్లలలో పెద్దలలో ప్రజానీకం అందరిలో పుస్తక పఠనం ఒక



వ్యసనంగా మారాలని అన్నారు. ఈ వారోత్సవాల సందర్భంగా మోక్షం గుండం విశ్వేశ్వరయ్య ట్రస్ట్ చైర్మన్ షేక్ జానీ 6కుర్చీలు, గ్రంథాలయ పాఠకుడు సాయికిరణ్ 3 కుర్చీలు, ప్రకాష్ ఎలక్ట్రికల్ వీరన్న 4కుర్చీలు, గ్రంథాలయానికి వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాల సంస్థ కార్యదర్శి తూర్పాటి శ్రీలత, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, మోక్షం గుండం విశ్వేశ్వరయ్య ట్రస్ట్ చైర్మన్ షేక్ జానీ, రిటైర్ లైబ్రేరియన్ గూడ నరేందర్, గ్రంథ పాలకులు జి విజేందర్ సిహెచ్ రవి, రుద్రారపు వీరేందర్, బొడ్డుపల్లి భూలక్ష్మి భోగి యాదమ్మ, పుస్తక ప్రియుడు అబ్బ గాని భాస్కర్, జంపాల నారాయణ , తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో అదనపు కలెక్టర్ ఆకస్మిక తనిఖీ



మొగుళ్లపల్లి, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ గురువారం మొగుళ్లపల్లి మరియు అనంగుల తండాలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పీపీసీ ఇన్‌చార్జ్‌లు తప్పనిసరిగా నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని, రైతులు తెచ్చే వరికుప్పల తేమశాతాన్ని ప్రతిరోజూ ఖచ్చితంగా పరిశీలించాలని ఆదేశించారు. 17% తేమ శాతం వచ్చిన ప్రతి రైతుకు వెంటనే గన్నిబస్తాలు కేటాయించి, ఎలాంటి ఆలస్యం లేకుండా తూకం వేసి కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని, ఏ విధమైన జాప్యం, నిర్లక్ష్యం సహించబోమని ఆయన హెచ్చరించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తప్పనిసరిగా నోటీస్ బోర్డు ఏర్పాటు చేసి, అందులో క్రింది వివరాలను రోజువారీగా స్పష్టంగా ప్రదర్శించాలన్నారు. రోజు కేంద్రానికి వచ్చిన రైతుల సంఖ్య, సేకరించిన అంచనా ధాన్యం పరిమాణం, 17% తేమ శాతం వచ్చిన రైతుల సంఖ్య, ఇప్పటివరకు కొనుగోలు చేసిన మొత్తం ధాన్యం వివరాలు, రైస్ మిల్లులకు తరలించిన ధాన్యం వివరాలు అదేవిధంగా రోజువారీ తేమశాతం నమోదు రిజిస్టర్ క్రమ పద్ధతిగా నిర్వహించాలని, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ మార్గదర్శకాల ప్రకారం సూచించిన ప్రొఫార్మాలకు అనుగుణంగా రైతుల వివరాలను రిజిస్టర్ లో నమోదు చేయాలని ఆయన పేర్కొన్నారు.

**ముఖ్యంగా నమోదు చేయవలసిన వివరాలు:**

రైతు కేంద్రానికి వచ్చిన తేదీ
వచ్చిన రోజు తేమ శాతం
17% తేమ శాతం వచ్చిన తేదీ
రైతుకు ఇవ్వబడిన గన్నిబస్తాల సంఖ్య
రైతు బ్యాంక్ ఖాతా వివరాలు

మిల్లులకు ధాన్యం తరలించిన తేదీ మరియు సంబంధిత వివరాలు రైతులకు జారీ చేసిన సీరియల్ నంబర్ల ప్రకారం ధాన్యం కొనుగోలు జరగాలని, కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎలాంటి ఆలస్యం లేకుండా ట్యాగ్ చేసిన రైస్ మిల్లులకు వెంటనే తరలించాలని ఆయన సూచించారు. తదుపరి కోత జరుగుతున్న పొలాలలో హార్వెస్టింగ్ జరుగుతున్న ప్రక్రియను పరిశీలించారు. కోత సమయంలో తీసుకుంటున్న జాగ్రత్తలు, యంత్రాల వినియోగంపై సమీక్ష నిర్వహించారు. మండల మరియు జిల్లా స్థాయి సమావేశాల్లో జారీ చేసిన మార్గదర్శకాలు, సూచనలను హార్వెస్టర్ యజమానులు మరియు ఆపరేటర్లు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియ పారదర్శకంగా, వేగవంతంగా సాగేందుకు సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. తహసీల్దార్లు, అగ్రికల్చర్ ఆఫీసర్లు, అలాగే డిసిఓ సిబ్బంది ప్రతిరోజూ ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించి వాటి నిర్వహణను పరిశీలించాలని ఆయన ఆదేశించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఏవైనా లోపాలు గమనించిన వెంటనే వాటిని సరిదిద్దే చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల అధికారి శ కిరణ్ కుమార్, డిఎం రాములు, చిట్యాల, మొగుళ్లపల్లి తహసీల్దార్లు ఇమామ్ బాషా, సునీత, సివిల్ సప్లైస్ ఇన్స్పెక్టర్ సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పుణ్యలింగేశ్వరా స్వామి దర్శనంతో జీవితం ధన్యమైంది

## సుప్రసిద్ధ సినీనటుడు రాజేంద్రప్రసాద్





యాదాద్రి భువనగిరి, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): జీవితంలో తాను ఎన్నో ఆలయాలు సందర్శించినప్పటికీ శ్రీ పుణ్యలింగేశ్వరా స్వామి ఆలయ దర్శనంతో తన జీవితంలో ధన్యం చేసుకున్నానని సుప్రసిద్ధ సినీనటులు, నట కిరీటి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్ స్పష్టం చేసారు. గురువారం ఆయన యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ లో వెలిసిన శ్రీ పుణ్యలింగేశ్వరా స్వామి ఆలయాన్ని, అమ్మా నాన్న అనాథుల పుణ్యక్షేత్రాన్ని దర్శించుకున్నారు. కార్తీక మాసం చివరి రోజైన గురువారం పుణ్యలింగేశ్వర స్వామి క్షేత్రంలో పంచ మహా యాగాల పూర్ణహుతిని సమర్పించారు. ఆలయ వ్యవస్థాపకులు శ్రీ శంకర గురూజీతో పాటు రాజేంద్ర ప్రసాద్ చేతుల మీదుగా యాగాలను ముగించారు. అనంతరం ఆయన మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ, ఇప్పటివరకు తాను ఎన్నో సినిమాల్లో నటించానని, అయితే "ఆ నలుగురు" చిత్రం మాత్రమే తనకు ఎంతో తృప్తి ఇచ్చిందని, అలాగే ఒకే చోటా అన్ని లింగాలు ఉన్న శ్రీ పుణ్య లింగేశ్వరా స్వామి ఆలయ దర్శనం చేసుకోవడం అంతే తృప్తి ఇచ్చిందన్నారు. ఒకే చోటా మానవ సేవా, మాధవ సేవా ఈ పుణ్యక్షేత్రంలో జరగడం గొప్ప విషయమంటూ పుణ్యక్షేత్ర వ్యవస్థాపకులు శ్రీ శంకర గురూజీని ఆయన అభినందించారు.

# సిగాచి "ప్రమాదం" పరిహారంపై మాట తప్పిన ప్రభుత్వం



హైదరాబాద్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): సంగారెడ్డి జిల్లా పాశమైలారం పారిశ్రామికవాడలో సిగాచి పరిశ్రమలో ఘోర ప్రమాదం జరిగి నాలుగు నెలలు అవుతున్నా బాధిత కుటుంబాలకు ప్రభుత్వం ప్రకటించిన కోటి రూపాయల పరిహారం ఇప్పటి వరకు అందలేదని, ఈ పరిహారం తక్షణమే చెల్లించాలి లేదంటే బీఆర్ఎస్ పక్షాన ఉద్యమిస్తామని మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు హెచ్చరించారు. ఈ మేరకు గురువారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బహిరంగ లేఖ రాశారు. 54 మంది కార్మికులను పొట్టనపెట్టుకున్న నాటి దుర్ఘటన ఇంకా కళ్లముందే కదలాడుతున్నదని ఇంటి పెద్దను కోల్పోయిన కుటుంబ సభ్యులు నడి రోడ్డున పడి కన్నీరు మున్నీరవుతున్నారన్నారు. ఒకవైపు అయిన వారిని కోల్పోయి, మరోవైపు ప్రభుత్వ సాయం అందక గుండెలవిసేలా రోదిస్తున్నారని పేర్కొన్నారు. ఆనాడు ప్రమాద స్థలానికి వచ్చి, మృతదేహాల సాక్షిగా మీరు ఇచ్చిన హామి ఇప్పటి వరకు నెరవేర్చకపోవడం శోచనీయం అని మీ ప్రభుత్వ నిర్లక్ష్యంతో కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని విమర్శించారు. పరిహారం అందకుండానే పరిహారం అందించినట్లు ప్రచారం చేసుకోవడం సిగ్గుచేటని విమర్శించారు. ముఖ్యమంత్రి చెప్పిన మాటలకే విలువ లేకుంటే ఇక ఆ బాధితులు తమ గోడును ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు.

**పరిహారం పరిహాసంగా మార్చారు:**

సిగాచి ప్రమాద బాధిత కుటుంబాలను ఆదుకోవడంలో మీరు, మీ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని హరీశ్ రావు విమర్శించారు. ప్రమాదం జరిగిన జూన్ 30న మీరు స్వయంగా వచ్చి, మృతుల కుటుంబాలకు రూ. కోటి చొప్పున పరిహారం అందిస్తామని ఘనంగా ప్రకటించారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందిస్తామని మీడియా సాక్షిగా హామీ ఇచ్చారు. కానీ మీరు ప్రకటించిన పరిహారాన్ని పరిహాసంగా మార్చారని నాలుగు నెలలు గడిచినా పరిహారం అందని ద్రాక్షగానే మిగిలిపోయిందన్నారు. తక్షణమే కోటి పరిహారం చెల్లించాలి. లేదంటే బీఆర్ఎస్ పక్షాన ఉద్యమిస్తామని హెచ్చరించారు. గడిచిన నాలుగు నెలల్లో బాధితుల చేతికి అందింది కేవలం రూ.26 లక్షలు మాత్రమే (కంపెనీ ఇచ్చిన రూ. 25 లక్షలు ౦ ప్రభుత్వ తరపున ఇచ్చిన రూ.లక్ష). ఇచ్చిన మాట ప్రకారం ఒక్కో కుటుంబానికి ఇంకా రూ.74 లక్షలు బాకీ పడ్డారని ఇది మాట తప్పడం కాదా? అని నిలదీశారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి నిస్సిగ్గుగా బాధితులకు రూ. 40 నుండి 50 లక్షలు అందించాం అని ప్రకటించడం అత్యంత శోచనీయం అన్నారు. కార్మికులకు రావాల్సిన పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్ డబ్బులను కూడా మీరు ఇప్పించే నష్టపరిహారంలో కలిపి లెక్కలు చెప్పడం ప్రభుత్వ దిగజారుడుతనానికి నిదర్శనం అన్నారు. చికిత్స పొందుతూ చనిపోయిన వారి ఖర్చులను కూడా పరిహారంలో కలిపి చూపడం మీ అమానవీయ పాలనకు అద్దం పడుతోందని చావులో కూడా రాజకీయం చూసుకునే దుర్మార్గ సంస్కృతికి తెరతీశారని ఆరోపించారు. గాయపడ్డ కార్మికులు సొంత ఖర్చులతో వైద్యం చేయించుకుంటుంటే పట్టించుకునే నాథుడే లేడన్నారు.

**డెత్ సర్టిఫికెట్లు కూడా ఇవ్వలేరా?:**

ప్రమాదంలో కాలి బూడిదై, ఆచూకీ లభించని 8 మంది కార్మికుల కుటుంబాల రోదనలు మీకు వినిపించడం లేదా? ఈ 8 మంది సిబ్బంది ప్రమాదం జరిగిన రోజు విధులకు హాజరైనట్టు సీసీ టీవీ ఫుటేజీలు, బయోమెట్రిక్ ఆధారాలు ఉన్నప్పటికీ వారికి కనీసం డెత్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో యంత్రాంగం ఘోరంగా విఫలమైందని హరీశ్ రావు విమర్శించారు. 3 నెలల్లో సర్టిఫికెట్లు ఇస్తామని చెప్పిన అధికారులు, ఇప్పుడు ముఖం చాటేస్తున్నారు. డెత్ సర్టిఫికెట్ లేక ఆ కుటుంబాలకు బీమా డబ్బులు రాక, పరిహారం అందక నరకం అనుభవిస్తున్నారు. నిబంధనల పేరు చెప్పి, ఆచూకి దొరకని వారిని మృతులుగా పరిగణించడానికి 7 ఏళ్లు వేచి చూడమనడం మానవత్వం అనిపించుకుంటుందా? అని నిలదీశారు.

**హైకోర్టు నిలదీసినా చలనం లేదు:**

మరోవైపు కేంద్ర ప్రభుత్వం తరపున ప్రకటించిన రూ. 2 లక్షల ఎక్స్‌గ్రేషియా కూడా ఇప్పటికీ బాధితులకు అందలేదు. కేంద్రంతో మాట్లాడి ఆ డబ్బులు ఇప్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానికి లేదా? అన్నారు. ఇంత పెద్ద ప్రమాదం జరిగితే యాజమాన్యాన్ని ఎందుకు అరెస్టు చేయలేదని సాక్షాత్తు హైకోర్టు మీ ప్రభుత్వాన్ని నిలదీసినా మీలో చలనం లేదు. సిట్ విచారణ జరిపించాలని డిమాండ్ ఉన్నా పట్టించుకోరు. దర్యాప్తు పేరిట కాలయాపన చేస్తూ, యాజమాన్యాన్ని కాపాడే ప్రయత్నం ఎందుకు చేస్తున్నారని ప్రశ్నించారు. బాధిత కుటుంబాలకు న్యాయం చేయడంలో ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదా? అన్నారు.

**వలస కార్మికుల మరణాలతో రాజకీయమా?:**

ముఖ్యమంత్రిగా మీ హామీని నమ్మి ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మిక కుటుంబాలు మూడు నెలలు ఇక్కడే పడిగాపులు కాశారు. పరిహారం ఇక రాదేమోనని నిరాశ చెంది, కన్నీళ్లతో తమ సొంత ఊళ్లకు వెళ్లిపోయారు. వలస కార్మికుల పట్ల మాజీ సీఎం కేసీఆర్ ఎంతో గౌరవాన్ని చూపితే మీరు మాత్రం వలస కార్మికుల మరణాలను కూడా రాజకీయంగా వాడుకున్నారని విమర్శించారు. పరిహారం మాట దేవుడెరుగు, చివరకు డెత్ సర్టిఫికేట్లు కూడా ఇవ్వలేని దుస్థితి నెలకొందని ఇక్కడే స్థానికంగా ఉన్న మన తెలుగు రాష్ట్రాలకు చెందిన బాధిత కుటుంబాల పరిస్థితి మరీ దయనీయంగా మారిందన్నారు. పుట్టెడు దుఃఖంలో ఉన్న ఆ కుటుంబాలు ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం, పరిహారం కోసం ఆఫీసుల చుట్టూ, పరిశ్రమ చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతున్నారు. తిరిగి తిరిగి వారి చెప్పులు అరిగిపోతున్నాయి తప్ప, పాలకుల మనసు కరగడం లేదన్నారు. న్యాయం చేయమని అడిగితే పరిశ్రమ వద్ద ఉన్న ఉన్నతాధికారులు, ప్రభుత్వ సిబ్బంది వారిని ఆదరించాల్సింది పోయి ఈసడించుకుంటున్నారు. 'మా చేతుల్లో ఏమీ లేదు.. అంతా యాజమాన్యం దయ.. వాళ్లు చెబితేనే మేం చేస్తాం.. మాకు ఎలాంటి సమాచారం లేదు' అంటూ కసురుకుంటున్నారన్నారు. అయిన వారిని కోల్పోయిన ఆవేదనలో ఉన్న వారిని ఓదార్చాల్సింది పోయి, విసుక్కుంటూ చీదరించుకోవడం దుర్మార్గం అన్నారు.

**ఆ కుటుంబాల ఉసురు తగలక మానదు:**

ప్రజా పాలన అని గొప్పలు చెప్పుకునే మీకు 54 కుటుంబాల కన్నీటి వేదన మీకు కనిపించడం లేదా అని ప్రశ్నించారు. కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోయి శోకసంద్రంలో ఉన్న బాధిత కుటుంబాలను ఆదుకోవాల్సింది పోయి, ప్రభుత్వమే వారిని మరింత దుఃఖంలోకి నెట్టివేయడం అత్యంత అమానవీయం అన్నారు. ప్రమాదం జరిగినప్పుడు మీరు హడావిడిగా వచ్చి చూపించిన సానుభూతి కేవలం ప్రచారం కోసమేనా? బాధితుల పక్షాన నిలబడాల్సిన ప్రభుత్వమే, నేడు యాజమాన్యానికి కొమ్ముకాస్తూ పారిశ్రామికవేత్తల చేతుల్లో కీలు బొమ్మలా మారడం తెలంగాణ సమాజం గమనిస్తోందన్నారు. ఇప్పటికైనా వట్టి మాటలు కట్టిపెట్టండి, మొద్దు నిద్ర వీడండి ఇచ్చిన హామీ ప్రకారం పరిహారం అందించి సిగాచి బాధితుల కన్నీళ్లు తుడవండి. లేదంటే ఆ కుటుంబాల ఉసురు మీకు, మీ ప్రభుత్వానికి తగలకమానదన్నారు.

# తెలంగాణ పర్యాటక రంగంలో నవశకం

**హోమ్ స్టే కార్యక్రమానికి శ్రీకారం**

**టూరిజం బలోపేతనికి రాష్ట్ర ప్రభుత్వ కీలక నిర్ణయం**

**హోమ్ స్టేల ఏర్పాటుకు దరఖాస్తుల ఆహ్వానం**




హైదరాబాద్ బ్యూరో, (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఎన్నో పర్యాటక ప్రదేశాలు ఉన్నాయి. కాకతీయులు, నిజాంల కాలం నుంచి ఎన్నో ప్రసిద్ధ ఆలయాలు, కట్టడాలు పర్యటకులను విశేషంగా ఆకట్టుకుంటున్నాయి. ఈ క్రమంలో తెలంగాణ టూరిజాన్ని ప్రపంచ చిత్ర పటంలో నిలబెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గతంలో మిస్ వరల్డ్ పోటీలు హైదరాబాద్ లో జరిగినప్పుడు తెలంగాణ ఖ్యాతి ప్రపంచమంతా మార్మోగింది. మరోసారి తెలంగాణ పర్యాటక రంగాన్ని మరింత బలోపేతం చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వివిధ దేశాలు, రాష్ట్రాల నుంచి తెలంగాణకు వచ్చే పర్యాటకులకు సౌకర్యవంతమైన హోమ్ స్టే వసతి సౌకర్యాలను అందించేందుకు జిల్లా కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాలు, పర్యాటక గమ్య స్థానాల్లో వసతి లభ్యతను పెంపొందించడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ టూరిజం హోమ్ స్టే కార్యక్రమాన్ని ప్రవేశ పెట్టింది. ఈ మేరకు రాష్ట్రవ్యాప్తంగా హోమ్ స్టేల ఏర్పాటుకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రకటించింది. రాష్ట్ర పర్యాటక శాఖ తీసుకొచ్చిన ఈ తెలంగాణ టూరిజం హోమ్ స్టే కార్యక్రమంలో భాగంగా విదేశీ, దేశీయ పర్యాటకులకు పరిశుభ్రమైన, సౌకర్యవంతమైన నివాసాన్ని అందించడం. అలాగే కుటుంబ సభ్యులతో కలిసి ఉండి స్థానిక సంప్రదాయాలను అనుభూతిని కల్పించడం, తెలంగాణలోని ఫేమస్ వంటకాల రుచిని ఆస్వాదించే అవకాశాన్ని కల్పించే ఉద్దేశ్యంతో కార్యక్రమాన్ని తీసుకొచ్చారు. తెలంగాణలో హోమ్ స్టే వర్గీకరణ లేదా పునర్వర్గీకరణ కోసం చెల్లించాల్సిన దరఖాస్తు రుసుములు నిర్ణయించింది. ఆసక్తికలిగిన వ్యక్తులు డిమాండ్ డ్రాఫ్ట్‌ను 'కమిషనర్ / డైరెక్టర్ ఆఫ్ టూరిజం, తెలంగాణ ప్రభుత్వం, హైదరాబాద్' పేరుతో చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఉన్న హోమ్ స్టేలను సిల్వర్, గోల్డ్ అని రెండు రకాలుగా వర్గీకరించారు. సిల్వర్ కేటగిరీ కోసం దరఖాస్తు చేయాలంటే రూ. 2 వేలు అలాగే గోల్డ్ కేటగిరీకి దరఖాస్తు చేయాలంటే రూ. 4 వేలు చెల్లించుకోవాలి. దరఖాస్తు ఫామ్ లను అభ్యర్థులు టూరిజం డిపార్ట్ మెంట్, హైదరాబాద్ లేదా tourism.telangana.gov.in ద్వారా పొందొచ్చు.

# హైదరాబాద్ అభివృద్ధికి ప్రభుత్వ సంకల్పం

**నివాసయోగ్య నగరంగా తీర్చిదిద్దేందుకు ఏఐ టెక్నాలజీ**

**హైదరాబాద్‌లో ఫిజికల్ ఇంటెలిజెన్స్ పైలట్ ప్రాజెక్ట్**

**అనలాగ్ ఏఐ సీఈఓ అలెక్స్ కిప్‌మన్‌తో సీఎం భేటీ**

**ఇరువురి మధ్య కీలక అంశాలపై చర్చ**



హైదరాబాద్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): హైదరాబాద్‌ను దేశంలోనే అత్యంత నివాసయోగ్య నగరంగా తీర్చిదిద్దడానికి తెలంగాణ ప్రభుత్వం వీలైనంత సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం సీఎం రేవంత్ రెడ్డిని అనలాగ్ ఏఐ సీఈఓ అలెక్స్ కిప్‌మన్ భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో పలు కీలక అంశాలను చర్చించారు. ట్రాఫిక్, అర్బన్ ఫ్లడింగ్, సరస్సుల రక్షణ, వాతావరణ అంచనా, పరిశ్రమల కాలుష్య నియంత్రణకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పరిష్కార మార్గాలపై సమావేశంలో చర్చ జరిగింది. 'ఫిజికల్ ఇంటెలిజెన్స్' ఆధారంగా రియల్‌టైమ్ సెన్సార్ నెట్వర్క్, స్మార్ట్ సిటీ నిర్వహణ పద్ధతులను అమలు చేయవచ్చని సమావేశంలో అభిప్రాయపడ్డారు. ఇందులో భాగంగా హైదరాబాద్ సిటీలో ఫిజికల్ ఇంటెలిజెన్స్‌ను పైలట్ ప్రాజెక్ట్‌గా చేపట్టాలని నిర్ణయించారు. ఈ ప్రోగ్రాం ఎనిమిది వారాల పాటు అమలుకానుంది. ఫిజికల్ ఇంటెలిజెన్స్ ప్రాజెక్టులో భాగంగా సీసీటీవీ వ్యవస్థను రియల్‌టైమ్ సిటీ ఇంటెలిజెన్స్ ప్లాట్‌ఫారమ్‌గా మార్చడం జరుగుతుంది. ట్రాఫిక్, ప్రజా భద్రత, అత్యవసర సేవలను ఏఐ ఆధారిత అంచనాలతో ఒకేచోట సమన్వయం చేస్తారు. ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి లైవ్‌గా మానిటరింగ్ నిర్వహిస్తారు. పైలట్ ప్రోగ్రాం పూర్తయ్యే సమయానికి హైదరాబాద్ దేశంలోనే తొలి ఫిజికల్ ఇంటెలిజెన్స్ సిటీగా మారుతుందనే అంచనాలున్నాయి. భారత్ ఫ్యూచర్ సిటీని పరిశోధన, సుస్థిర పారిశ్రామిక కేంద్రంగా అభివృద్ధి చేయాలనే ప్రభుత్వ సంకల్పాన్ని, తెలంగాణ రైజింగ్ 2047 లక్ష్యాలను ముఖ్యమంత్రి వివరించారు. ఆర్థిక వృద్ధికి ఫిజికల్ ఇంటెలిజెన్స్ అత్యుత్తమ పరిష్కారాలను అందిస్తుందని అలెక్స్ కిప్‌మన్ పేర్కొన్నారు. డిసెంబర్ 8-9 తేదీల్లో జరగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ముఖ్యమంత్రి అలెక్స్ కిప్‌మన్‌ని ఆహ్వానించారు.

# సీబీఐ కోర్టుకు ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్

**నాంపల్లిలోని స్పెషల్ కోర్టులో విచారణ**

**మధ్యంతర బెయిల్‌పై కొనసాగుతున్న కేసు**

**ప్రత్యక్ష హాజరు మినహాయింపును వ్యతిరేకించిన సీబీఐ**






హైదరాబాద్, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): వైసీపీ అధినేత, ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డిగురువారం సీబీఐ స్పెషల్ కోర్టుకు విచారణ నిమిత్తం హాజరయ్యారు. ముందుగా గన్నవరం ఎయిర్‌పోర్టు నుంచి ప్రత్యేక విమానంలో బేగంపేట ఎయిర్‌పోర్టుకు వచ్చిన ఆయన నేరుగా అక్కడి నుంచి నాంపల్లిలోని కోర్టుకు చేరుకున్నారు. ఈ కేసులో 2013 సెప్టెంబరు నుంచి జగన్ మధ్యంతర బెయిల్‌పై ఉన్న విషయం తెలిసిందే. కోర్టుకు వ్యక్తిగత హాజరు నుంచి తనకు మినహాయింపు ఇవ్వాలని జగన్ చేసిన అభ్యర్థనను సీబీఐ తీవ్రంగా వ్యతిరేకించింది. ఆరేళ్లుగా జగన్ కోర్టుకు ప్రత్యక్షంగా హాజరవడం లేదని, ఈ కేసుల్లో డిశ్చార్జ్ పిటిషన్లపై రోజువారీ విచారణ జరుగుతున్నందున ప్రత్యక్షంగా హాజరవ్వాలని సీబీఐ స్పష్టం చేసింది. ఈ పరిణామం నేపథ్యంలోనే ఈరోజు వ్యక్తిగతంగా హాజరవ్వాలని జగన్‌ను కోర్టు ఆదేశించడంతో ఆయన గురువారం విచారణకు హాజరు కావడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# ఢిల్లీ కారు బాంబు పేలుడు కేసు దర్యాప్తులో పురోగతి

**మరో నలుగురు ప్రధాన నిందితులు అరెస్ట్**

**అదుపులోకి తీసుకున్న ఆరుగురు నిందితులు**

**డాక్టర్లు, పారామెడిక్‌లు ఉన్నట్టు గుర్తింపు**

**నిందితుల్లో కీలక ఉగ్రవాది ఉమర్ ఉల్ నబీ సన్నిహితుడు**

**ఆయుధ సరఫరాపై అనుమానాలు**



న్యూ ఢిల్లీ, నవంబర్ 20 (తీన్మార్ న్యూస్): నవంబర్ 10న ఢిల్లీ ఎర్రకోట సమీపంలో కారు బాంబు పేలుడు జరిగిన సంగతి తెలిసిందే. ఈ పేలుడులో 15 మంది మరణించగా, మరో 20 మంది గాయపడ్డారు. ఈ కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ గురువారం మరో నలుగురు ప్రధాన నిందితులను అరెస్ట్ చేసింది. ఇప్పటివరకు మొత్తం ఆరుగురు నిందితులు అదుపులోకి తీసుకున్నారు. శ్రీనగర్‌లో జమ్మూ కాశ్మీర్ పోలీసుల సహాయంతో ఎన్ఐఏ ఈ నలుగురిని అదుపులోకి తీసుకుంది. పాటియాలా హౌస్ కోర్టులో హాజరు పరిచిన అనంతరం ఎన్ఐఏ కస్టడీలో 10 రోజుల పాటు ఉంచనున్నారు. అరెస్టైన వారిలో పుల్వామా, జమ్మూ కాశ్మీర్ కు చెందిన ముజమ్మిల్ షకీల్ పేలుడులో మరణించిన ప్రధాన ఉగ్రవాది ఉమర్ ఉల్ నబీ దగ్గర అత్యంత సన్నిహితుడు. అల్ ఫలాహ్ యూనివర్సిటీలో జనరల్ మెడిసిన్ డిపార్ట్‌మెంట్‌లో డాక్టర్ గా పనిచేస్తున్నాడు. అనంతనాగ్ కు చెందిన అదీల్ అహ్మద్ సహారన్‌పూర్‌లో డాక్టర్‌గా పనిచేస్తున్నాడు. పేలుడు కుట్రలో ఆయుధాల సరఫరా, లాజిస్టిక్స్‌లో పాత్ర పోషించినట్టు అధికారులు అనుమానిస్తున్నారు. యూపీలోని లక్నోకు చెందిన డా. షహీన్ అల్ ఫలాహ్ యూనివర్సిటీలో మహిళా డాక్టర్. మరో నిందితుడు ముఫ్తి ఇర్ఫాన్ అహ్మద్ మాజీ పారామెడిక్‌గా పనిచేశాడు. ఇతను డాక్టర్లను రాడికలైజ్ చేసినట్టు ఎన్ఐఏ ఆరోపిస్తోంది.



# పైనాపిల్ ఈ వ్యక్తులకు విషంతో సమానం.!

పైనాపిల్ ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిలో ఉన్న యాంటీఆక్సిడెంట్లు, ఫైబర్, ఎంజైమ్‌లు శరీరానికి అనేక ప్రయోజనాలను అందిస్తాయి. అయితే, కొంతమందికి ఈ పండు హానికరం కావచ్చు. పైనాపిల్‌లో బ్రోమెలైన్ అనే ఎంజైమ్, బలమైన ఆమ్ల లక్షణాలు ఉంటాయి. ఇది కొంతమందికి అనేక ఆరోగ్య సమస్యలను కలిగిస్తుంది. కాబట్టి, ఎలాంటి సమస్యలు ఉన్నవారు వీటికి దూరంగా ఉండటం మంచిదో ఇప్పుడు తెలుసుకుందాం..

**ఎవరెవరు పైనాపిల్ తినకూడదు?**

- పైనాపిల్ అలెర్జీలు ఉన్నవారు దీనిని తినడం వల్ల వికారం, వాంతులు, దురద వంటి లక్షణాలు వస్తాయి.
- పైనాపిల్‌లో చక్కెర శాతం ఎక్కువగా ఉంటుంది, కాబట్టి డయాబెటిస్ ఉన్నవారు దీన్ని తినడం మంచిది కాదు.
- పైనాపిల్ ఆమ్లత్వం ఎక్కువగా ఉండటం వల్ల, ఇది గుండెల్లో మంట లక్షణాలను మరింత తీవ్రతరం చేస్తుంది.
- పైనాపిల్‌లో ఉండే బ్రోమెలైన్ అనే ఎంజైమ్ కొందరిలో కడుపు నొప్పి, వికారం, వాంతులు వంటి సమస్యలకు కారణం కావచ్చు.
- అలాగే, కీమోథెరపీ మందులు, కొన్ని యాంటిడిప్రెసెంట్స్ వంటి మందులు వాడుతున్నవారు పైనాపిల్ తినడం వల్ల మందుల ప్రభావం పెరిగే అవకాశం ఉంది.
- అలాగే, దంత సమస్యలు ఉన్నవారు కూడా పైనాపిల్ తినడం మంచిది కాదు. ఎందుకంటే, దానిలోని ఆమ్లత్వం దంతాలకు హానికరం.

# గులాబీ పువ్వుల రెక్కలను ఇలా నాచురల్‌గా ఉపయోగించి మీ అందాన్ని మరింత పెంచుకోండి..!



గులాబీ పువ్వులను కవులు అందానికి మారుపేరుగా వర్ణిస్తారన్న విషయం తెలిసిందే. గులాబీ పువ్వుల అంత అందంగా ఉన్నావని అంటుంటారు. అయితే వాస్తవానికి గులాబీ పువ్వులను వివిధ రకాల సౌందర్య సాధన ఉత్పత్తుల తయారీలోనూ ఉపయోగిస్తారు. గులాబీ పువ్వులను సబ్బులు, షాంపూలు, ఆయిల్స్, క్రీములు వంటి వాటి తయారీలో వాడతారు. ఇవి మన చర్మానికి, శిరోజాలకు సంరక్షణను అందిస్తాయి. అయింతే ఆయా ఉత్పత్తులు అన్నీ కృత్రిమమైనవి. వాటిల్లో రసాయనాలు అధికంగా ఉంటాయి. కనుక అవి దీర్ఘకాలంలో మన చర్మానికి హాని చేస్తాయి. కనుక ఆయా ఉత్పత్తులను వాడడం కన్నా నేరుగా గులాబీ పువ్వులను వాడితేనే ఎక్కువ మేలు జరుగుతుంది. గులాబీ పువ్వులతో పలు ఇంటి చిట్కాలను పాటించడం వల్ల చర్మాన్ని సంరక్షించుకోవచ్చు. దీంతో ముఖంపై ఉండే ముడతలు, మొటిమలు, మచ్చలను తగ్గించుకోవచ్చు. వృద్ధాప్య ఛాయలు తగ్గి యవ్వనంగా కనిపిస్తారు. చర్మం కాంతివంతంగా మారుతుంది.

**రోజ్ వాటర్..**

మార్కెట్‌లో మనకు కంపెనీల్లో తయారు చేసిన రోజ్ వాటర్ లభిస్తుంది. కానీ దీన్ని మనం ఇంట్లోనే సులభంగా తయారు చేసుకోవచ్చు. గులాబీ పువ్వుల రెక్కలను సేకరించి నీటిలో వేసి 48 గంటల పాటు నానబెట్టాలి. దీంతో ఆ రెక్కలలో ఉండే సారం నీటిలోకి వెళ్తుంది. దీని వల్ల రోజ్ వాటర్ రెడీ అవుతాయి. ఈ వాటర్‌ను పలు చిట్కాలలో ఉపయోగించవచ్చు. లేదా నేరుగా కూడా వాడవచ్చు. ఈ వాటర్‌ను సీసాలో నిల్వ చేసుకుంటే ఎప్పుడు కావాలంటే అప్పుడు ఉపయోగించవచ్చు. ఇక ఈ వాటర్‌ను రాత్రి పూట ముఖానికి రాసి మరుసటి రోజు ఉదయం కడిగేయాలి. దీంతో ఈ వాటర్ చక్కని టోనర్‌లా పనిచేస్తుంది. ముఖంపై ఉండే మృత కణాలు తొలగిపోతాయి. చర్మానికి కాంతి లభిస్తుంది. అందంగా కనిపిస్తారు. అలాగే కాస్త గంధం తీసుకుని అందులో మెత్తగా చేసిన గులాబీ పువ్వుల రెక్కలు, రోజ్ వాటర్, కొన్ని చుక్కల తేనెను వేసి కలపాలి. దీంతో పేస్ట్‌లా మారుతుంది. ఈ పేస్ట్‌ను ముఖానికి రాసుకుని పది నిమిషాల తరువాత గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా చేయడం వల్ల మొటిమలు, మచ్చలు తగ్గుతాయి. ముఖం కాంతివంతంగా మారుతుంది.

**నల్లని వలయాలకు..**

రోజ్ వాటర్‌లో రెండు దూది ఉండల్ని నానబెట్టి అనంతరం వాటిని తీసి కళ్ల మీద ఉంచాలి. అలా పది నిమిషాల పాటు ఉంచిన తరువాత వాటిని తీసేయాలి. అనంతరం గోరు వెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా ప్రతి రోజూ రాత్రి నిద్రపోయే ముందు చేయాలి. దీని వల్ల కళ్ల కింద ఉండే నల్లని వలయాలు తొలగిపోతాయి. ఇక పొడి చర్మం ఉన్నవారికి గులాబీ పువ్వుల రెక్కలు ఎంతో మేలు చేస్తాయి. చర్మానికి కావల్సిన తేమను అందించి చర్మం మృదువుగా మారేలా చేస్తాయి. గులాబీ పువ్వుల రెక్కలను సహజసిద్ధమైన మాయిశ్చరైజర్‌గా కూడా ఉపయోగించవచ్చు. కనుక చలికాలంలో వీటితో ఎంతో మేలు జరుగుతుంది. గులాబీ పువ్వుల రెక్కల్లో ఉండే సహజసిద్ధమైన నూనెలు చర్మాన్ని పొడిబారకుండా చూస్తాయి. దీంతో చలికాలంలో చర్మం పగలకుండా ఉంటుంది. గులాబీ పువ్వుల రెక్కలను మెత్తని పేస్ట్‌లా మార్చి అందులో కాస్త రోజ్ వాటర్‌ను కలపాలి. ఈ మిశ్రమాన్ని ముఖానికి రాసి 15 నిమిషాలు అయ్యాక కడిగేయాలి. ఇలా చేస్తుండడం వల్ల ముఖానికి తేమ లభించి మృదువుగా మారుతుంది. దీన్ని శరీరంలోని ఇతర భాగాలపై ఉండే చర్మంపై కూడా రాయవచ్చు. దీంతో చర్మం తేమగా మారి మృదువుగా ఉంటుంది.

**విటమిన్ సి..**

గులాబీ పువ్వుల రెక్కల్లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇది మన శరీరంలో కొల్లాజెన్ ఉత్పత్తి అయ్యేలా చేస్తుంది. దీని వల్ల చర్మం సురక్షితంగా, ఆరోగ్యంగా ఉంటుంది. గులాబీ పువ్వుల రెక్కలతో సహజసిద్ధమైన సన్ స్క్రీన్ లోషన్‌ను తయారు చేసి కూడా వాడవచ్చు. ఇందుకు గాను గులాబీ పువ్వుల రెక్కలను మెత్తని పేస్ట్‌లా చేసి అందులో కీరదోస రసం, గ్లిజరిన్ వేసి కలపాలి. అనంతరం ఈ మిశ్రమాన్ని నిల్వ చేసుకుని అవసరం అనుకున్నప్పుడు వాడాలి. బయటకు వెళ్లినప్పుడు30 నిమిషాల ముందు ఈ మిశ్రమాన్ని ముఖం, మెడ భాగాలపై రాయాలి. ఇది సహజసిద్ధమైన సన్ స్క్రీన్ లోషన్ లా పనిచేస్తుంది. సూర్య కిరణాల బారి నుంచి, దుమ్ము, ధూళి నుంచి చర్మాన్ని రక్షిస్తుంది. ఇక కొన్ని నీటిని తీసుకుని అందులో కొన్ని గులాబీ పువ్వుల రెక్కలు, కొన్ని బాదంపప్పును వేసి రాత్రంతా నానబెట్టాలి. మరుసటి రోజు ఉదయం వాటిని మెత్తని పేస్ట్‌లా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని స్క్రబర్‌లా వాడుకోవచ్చు. దీని వల్ల చర్మంపై ఉండే మృత కణాలు తొలగిపోతాయి. చర్మం కాంతివంతంగా మారి మెరుస్తుంది. పార్టీలకు రెడీ అయ్యే వరకు చక్కని లుక్‌లో కనిపిస్తారు. ఇలా గులాబీ పువ్వుల రెక్కలను సహజసిద్ధంగా ఉపయోగించి అందాన్ని పెంచుకోవచ్చు.

# తోటకూరను లైట్ తీసుకోకండి.. దీంతో కలిగే లాభాలు తెలిస్తే ఆశ్చర్యపోతారు..!

ఆకుకూరలను చాలా మంది ఎంతో ఇష్టంగా తింటారు. ఇవి మనకు అనేక పోషకాలను అందిస్తాయి. అయితే ఆకుకూరల్లో దేనికదే ప్రత్యేకం అయినప్పటికీ తోటకూర చాలా మందికి ఫేవరెట్‌గా ఉంటుంది. తోటకూరతో అనేక రకాల వంటలను చేసి తింటారు. దీంతో వేపుడు, పులుసు, పప్పు వంటి కూరలను చేసుకోవచ్చు. ఇవి ఎంతో రుచిగా ఉంటాయి. అలాగే పలు రైస్ వంటకాల్లోనూ తోటకూరను వేస్తుంటారు. చిన్నారులకు తల్లులు తరచూ తోటకూరను ఆహారంలో భాగంగా పెడుతుంటారు. దీని వల్ల వారికి ఎన్నో పోషకాలు లభిస్తాయి. అయితే తోటకూర ఆరోగ్యకరమని తెలుసు కానీ దీంతో ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయి, ఇది మనకు ఏయే పోషకాలను అందిస్తుంది..? అన్న విషయాలు చాలా మందికి తెలియవు. కానీ ఈ విషయాలను పోషకాహార నిపుణులు చెబుతున్నారు. తోటకూరను తరచూ తినాలని వారు సూచిస్తున్నారు.



**ప్రోటీన్లు అధికం..**

తోటకూరలో ప్రోటీన్లు అధికంగా ఉంటాయి. ఇతర ఆకుకూరలతో పోలిస్తే ఇందులో ప్రోటీన్ల శాతం ఎక్కువగా ఉంటుంది. అందువల్ల తోటకూరను తింటే కండరాలు నిర్మాణమవుతాయి. కండరాలకు మరమ్మత్తులు జరిగి ఆరోగ్యంగా ఉంటాయి. కండరాల నొప్పి తగ్గుతుంది. కండరాలు వృద్ధి చెందుతాయి. దేహ దారుఢ్యం పెరుగుతుంది. తోటకూరలో అమైనో ఆమ్లాలు అధికంగా ఉంటాయి. ఇవి శరీరానికి కావల్సిన శక్తిని అందిస్తాయి. దీని వల్ల తోటకూరను తింటే ఉత్సాహంగా ఉంటారు. చురుగ్గా పనిచేస్తారు. బద్దకం పోతుంది. నీరసం, అలసట తగ్గుతాయి. తోటకూరలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. పాలు లేదా పాల ఉత్పత్తులను తీసుకోని వారు తోటకూరను తినవచ్చు. దీని వల్ల పెద్ద మొత్తంలో క్యాల్షియంను పొందవచ్చు. క్యాల్షియం వల్ల ఎముకలు దృఢంగా మారి ఆరోగ్యంగా ఉంటాయి. వృద్ధాప్యంలో ఆస్టియోపోరోసిస్ వంటి ఎముకల సంబంధిత సమస్యలు రాకుండా అడ్డుకోవచ్చు. అలాగే విరిగిన ఎముకలు త్వరగా అతుక్కుంటాయి.

**గర్భిణీలకు..**

తోటకూరలో విటమిన్ కె కూడా అధికంగానే ఉంటుంది. ఇది ఎముకలను దృఢంగా, ఆరోగ్యంగా ఉంచుతుంది. అలాగే గాయాలు అయినప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేస్తుంది. దీంతో తీవ్ర రక్త స్రావం జరగకుండా అడ్డుకోవచ్చు. తోటకూరలో ఐరన్, ఫోలేట్ అధికంగా ఉంటాయి. అందువల్ల తోటకూరను తింటే హిమోగ్లోబిన్ ఉత్పత్తి పెరుగుతుంది. దీని వల్ల రక్తం వృద్ధి చెందుతుంది. రక్తహీనత తగ్గుతుంది. అలాగే ఫోలేట్ వల్ల గర్భిణీలకు ఎంతో మేలు జరుగుతుంది. వారు తోటకూరను తింటే ఫోలేట్ లభించి గర్భస్థ శిశువు ఎదుగుదలకు సహాయం చేస్తుంది. దీని వల్ల పిల్లలకు పుట్టుక లోపాలు రాకుండా ఉంటాయి. తోటకూరలో ఫైబర్ కూడా అధికంగానే ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. మలబద్దకం తగ్గేలా చేస్తుంది. ఫైబర్ కారణంగా శరీరంలోని కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గుతాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది.

**కంటి చూపు సమస్యకు..**

తోటకూరలో విటమిన్ ఎ, యాంటీ ఆక్సిడెంట్లు అధిక మొత్తంలో ఉంటాయి. విటమిన్ ఎ వల్ల కంటి చూపు మెరుగు పడుతుంది. కంటి సమస్యలు తగ్గుతాయి. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. చర్మం ఆరోగ్యంగా ఉంటుంది. తోటకూరలో ఉండే లుటీన్, జియాజాంతిన్ అనే పోషకాలు శక్తివంతమైన యాంటీ ఆక్సిడెంట్లుగా పనిచేస్తాయి. ఇవి కంటిలోని రెటీనాను రక్షిస్తాయి. దీని వల్ల కళ్లు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉంటాయి. ఇలా తోటకూరను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. అయితే దీన్ని రోజూ తినదలిస్తే గుప్పెడు మోతాదులో ఉడకబెట్టి తినాలి. లేదా రసం తీసి 30 ఎంఎల్ మోతాదులో తాగవచ్చు. ఇలా తోటకూరను తింటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి.



# డ్రాగన్ ఫ్రూట్.. ఈ సమస్యలు ఉన్నవారికి మంచిది.!

డ్రాగన్ ఫ్రూట్‌లో అద్భుతమైన ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఈ పండు పోషకాలతో నిండిన ఉష్ణమండల పండు. ఇది అమెరికాకు చెందినది. దీనిని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయి. ఇది ఆరోగ్యానికి చాలా మంచిది. దీనిని తినడం వల్ల కలిగే ప్రయోజనాలు ఏంటి? ఏ సమస్యకు ఇది మేలు చేస్తుందో ఇప్పుడు తెలుసుకుందాం..

డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్లు సి, బి2 పుష్కలంగా ఉంటాయి. పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ వంటి ఖనిజాలు కూడా ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్య సమస్యల నుండి దూరంగా ఉంచడంలో సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు. డ్రాగన్ ఫ్రూట్‌లో విటమిన్ సి, ఫ్లేవనాయిడ్లు, ఫినోలిక్ ఆమ్లాలు వంటి యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అవి కణాలను ఆక్సీకరణ ఒత్తిడి నష్టం నుండి రక్షించడంలో సహాయపడతాయి. ఇది ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి చాలా ప్రయోజనకరంగా ఉంటుంది.

**గుండె ఆరోగ్యాన్ని కాపాడుతుంది:**

డ్రాగన్ ఫ్రూట్ గుండె ఆరోగ్యానికి మంచిది. ఇందులో ఉండే ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, పొటాషియం వంటి పోషకాలు గుండె జబ్బుల ప్రమాదాన్ని తగ్గించడంలో సహాయపడతాయి. ఇది చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి, రక్తపోటును నియంత్రించడంలో కూడా తోడ్పడుతుంది.

**మలబద్ధకం సమస్యను తగ్గిస్తుంది:**

డ్రాగన్ ఫ్రూట్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ ఆరోగ్యాన్ని ప్రోత్సహించడానికి, మలబద్ధకాన్ని నివారించడానికి సహాయపడుతుంది. అంతేకాకుండా, ఈ పండులో యాంటీ ఇన్ఫ్లమేటరీ లక్షణాలతో కూడిన సమ్మేళనాలు కూడా ఉన్నాయి. ఇవి వాపును తగ్గించడంలో, ఆర్థరైటిస్‌తో సంబంధం ఉన్న లక్షణాలను తగ్గించడంలో సహాయపడతాయని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.




# నేటి నుండి యాషెస్ సిరీస్

### సిద్ధంగా ఇంగ్లాండ్- ఆస్ట్రేలియా జట్లు

### పెర్త్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం

టెస్టు క్రికెట్‌లో ప్రతిష్ఠాత్మక సిరీస్ యాషెస్‌కు అంతా రెడీ అయ్యింది. ఆస్ట్రేలియా వేదికగా మరికొన్ని గంటల్లోనే ఈ సిరీస్ ప్రారంభం కానుంది. ఇంగ్లాండ్- ఆస్ట్రేలియా జట్ల మధ్య జరిగే ఈ యాషెస్ టెస్టు సిరీస్‌ను క్రికెట్‌లో అతిపెద్ద టెస్టు సిరీస్‌గా అభివర్ణిస్తారు. ఐదు మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా నవంబర్ 21న పెర్త్ వేదికగా తొలి టెస్టు ప్రారంభం కానుంది. ఈసారి ఈ సిరీస్‌కు ఆస్ట్రేలియా ఆతిథ్యం ఇస్తుంది. ఇరుజట్ల ఆటగాళ్లు ఇప్పటికే నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నారు. ద్వైపాక్షిక సిరీస్‌లు ఎన్ని ఉన్నప్పటికీ, ఇరుజట్లు ఈ సిరీస్‌ను మాత్రం అత్యంత ప్రతిష్ఠాత్మకంగా తీసుకుంటాయి. ఈ సిరీస్‌లో నెగ్గాలని తీవ్రంగా ప్రయత్నిస్తాయి. ఈ క్రమంలోనే కాంట్రవర్సీలు, ప్రత్యర్థుల మధ్య మాటల యుద్ధాలు ఇవన్నీ ఇంకొక ఎత్తు! ఇందులో బ్యాటర్ సెంచరీ చేసినా, బౌలర్ ఐదు వికెట్లు కూల్చినా ఆ ప్లేయర్ పేరు మార్మోగిపోతుంది. అలాంటి సిరీస్?కు ఆసీస్, ఇంగ్లాండ్ ప్లేయర్లు రెడీ అయ్యి, టెస్టు క్రికెట్ ఫ్యాన్స్?కు ఫుల్? మజా ఇవ్వనున్నారు. ఆస్ట్రేలియా పిచ్?లపై ఫాస్ట్ బౌలర్ల ఆధిపత్యం ఉంది. రేపు పెర్త్ స్టేడియంలో జరగనున్న యాషెస్ తొలి మ్యాచ్‌లోనూ పిచ్ పేసర్లకే సహకరించవచ్చు! అలాగే ఈ పిచ్‌పై టెస్టుల్లో ఆసీస్‌కు మంచి ట్రాక్ రికార్డ్ ఉంది. ఆతిథ్య ఆస్ట్రేలియా ఇక్కడ నాలుగు మ్యాచ్‌లు గెలిచింది. పెర్త్ స్టేడియంలో జరిగిన అన్ని టెస్ట్ మ్యాచ్‌ల్లో ముందుగా బ్యాటింగ్ చేసిన జట్టు గెలిచింది. అందుకే ఈ మ్యాచ్‌లో టాస్ కీలక పాత్ర పోషిస్తుంది. టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ తీసుకనే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. పెర్త్ వేదికగా జరిగనున్న తొలి టెస్టు ఉదయం 7:50 గంటలకు ప్రారంభమవుతుంది. దీనికి అరగంట ముందు టాస్ పడుతుంది. టీవీలో స్టార్ స్పోర్ట్స్‌కు సంబంధించిన ఛానెళ్లలో లైవ్ చూడవచ్చు. అలాగే జియో హాట్‌స్టార్ ఓటీటీలో లైవ్ స్ట్రీమింగ్ చేయవచ్చు. అయితే దీనికి సబ్‌స్క్రిప్షన్ తీలుకోవాల్సి ఉంటుంది. కానీ జియో యూజర్లకు ఎంపిక చేసిన ప్లాన్‌పై ఫ్రీగా అందిస్తోంది. కాగా, ఈ సిరీస్ 1882- 83లో ప్రారంభమైంది. అంటే దీని చరిత్ర 140 సంవత్సరాలకు పైమాటే! ఇరు దేశాలకు ఈ సిరీస్ ప్రతిష్ఠాత్మకం. ఇప్పటిదాకా యాషెస్‌లో 73 సిరీస్‌లు జరిగాయి. చివరిసారిగా 2023లో సిరీస్ జరిగింది. అప్పుడు ఆస్ట్రేలియా విజేతగా నిలిచింది. ఓవరాల్‌గా ఆసీస్ 34సార్లు నెగ్గగా, ఇంగ్లాండ్ 32 సార్లు సిరీస్‌లో దక్కించుకుంది. 7 సిరీస్‌లు డ్రా గా ముగిశాయి. ఇక టెస్టుల విషయానికొస్తే, 364 టెస్టు మ్యాచ్‌ల్లో ఆసీస్- ఇంగ్లాండ్ తలపడ్డాయి. ఇందులోనూ ఆస్ట్రేలియా ఆధిపత్యం స్పష్టంగా కనిపిస్తుంది. ఆసీస్ 152 టెస్టుల్లో విజయం సాధించగా, ఇంగ్లాండ్ 112 మ్యాచ్‌ల్లో నెగ్గింది. మరో 97 మ్యాచ్‌లు డ్రా అయ్యాయి. ఇంగ్లాండ్ జట్టు: బెన్ డకెట్, జాక్ క్రాలే, ఓల్లీ పోప్, జో రూట్, హ్యారీ బ్రూక్, బెన్ స్టోక్స్ (కెప్టెన్), జేమీ స్మిత్ (వికెట్ కీపర్), గస్ అట్కిన్సన్, జోఫ్రా ఆర్చర్, మార్క్ వుడ్, బ్రైడాన్ కార్సే, షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, మాథ్యూ పాట్స్, జోష్ టోంగ్, విల్ జాక్స్ ఆస్ట్రేలియా జట్టు : ఉస్మాన్ ఖవాజా, జేక్ వెదరాల్, మార్నస్ లాబుషేన్,స్టీవ్ స్మిత్ (కెప్టెన్), ట్రావిస్ హెడ్, కామెరాన్ గ్రీన్, అలెక్స్ కేరీ (వికెట్ కీపర్), మిచెల్ స్టార్క్, నాథన్ లియాన్, బ్రెండన్ డాగెట్, స్కాట్ బోలాండ్, బ్యూ వెబ్‌స్టర్, జోష్ ఇంగ్లిస్, మైఖేల్ నెసెర్

# ఓర్వలేకనే గంభీర్‌పై విమర్శలు

### బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్

టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌కు బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ అండగా నిలిచాడు. కొందరు అతని ఎదుగుదలను ఓర్వలేకనే గంభీర్‌పై విమర్శలు గుప్పిస్తున్నారని తెలిపాడు. కోల్‌కతా వేదికగా సౌతాఫ్రికాతో జరిగిన తొలి టెస్ట్‌లో టీమిండియా 30 పరుగుల తేడాతో ఓటమిపాలైన సంగతి తెలిసిందే. 124 పరుగుల లక్ష్యాన్ని ఛేదించలేక టీమిండియా ఓటమిపాలైంది. పూర్తిగా స్పిన్‌కు అనుకూలంగా ఉన్న వికెట్‌పై భారత బ్యాటర్లు బంతిని డిఫెండ్ చేయలేకపోయారు. దాంతో పిచ్ క్యురేటర్‌పై విమర్శలు వచ్చాయి. అయితే క్యురేటర్ తప్పిదం లేదని, తాము కోరిన పిచ్‌నే ఇచ్చాడని మ్యాచ్ అనంతరం గంభీర్ స్పష్టం చేశాడు. తమ బ్యాటర్లే పిచ్ కండిషన్స్‌కు తగ్గట్లు ఆడలేకపోయారని తెలిపాడు. దాంతో గంభీర్‌పై సర్వత్రా విమర్శలు వ్యక్తమయ్యాయి. గంభీర్ అనాలోచిత నిర్ణయాల కారణంగానే టీమిండియా ఓటమిపాలైందనే అభిప్రాయం వ్యక్తమైంది. గౌహతి వేదికగా శనివారం నుంచి రెండో టెస్ట్ ప్రారంభం కానుండగా.. బ్యాటింగ్ కోచ్ సితాన్షు కోటక్ గురువారం మీడియాతో మాట్లాడాడు. ఈ సందర్భంగా గంభీర్‌పై వచ్చిన విమర్శలను తిప్పి కొట్టిన సితాన్షు కోటక్.. కొందరు పనిగట్టుకొని తమ హెడ్ కోచ్‌పై విమర్శలు గుప్పిస్తున్నారని అభిప్రాయపడ్డాడు.'క్యురేటర్‌పై విమర్శలు రావద్దనే గౌతమ్ గంభీర్ ఆ నిందను తనపై వేసుకున్నాడు. ఇతర దేశాలు కూడా వారి సొంతగడ్డపై తమ బలాలకు అనుగుణంగా ఉండే పిచ్‌లనే తయారు చేసుకుంటాయి. మేం కూడా సొంతగడ్డపై ఆడేటప్పుడు స్పిన్ పిచ్‌లపై ఆధారపడుతాం. స్పిన్నర్లకు కొంత సాయం లభించేలా నాలుగు, నాలుగున్నర రోజుల పాటు ఆట సాగే పిచ్‌లను ఆశిస్తాం. తొలి రెండు రోజులు పేసర్లకు సహకరించే పిచ్‌లను కోరుకుంటాం. తొలి టెస్ట్ పరాజయం అనంతరం జనాలు కేవలం గౌతమ్ గంభీర్ గురించే మాట్లాడుతున్నారు. బ్యాటర్ల వైఫల్యం గురించి కానీ బ్యాటింగ్ కోచ్ పనితీరును కానీ ప్రస్తావించడం లేదు. భారత్ ఓడిన ప్రతీసారి గంభీర్‌పైనే విమర్శలు వస్తున్నాయి. బహుషా గంభీర్ పట్ల కొంతమందికి వారి సొంత ఎజెండాలు ఉండవచ్చు. పనిగట్టుకొని విమర్శలు చేస్తున్నారు. ఇది చాలా తప్పు. కోల్‌కతా వంటి పిచ్‌లపై రాణించాలంటే బ్యాటర్ల ఫుట్‌వర్క్ బాగుండాలి. బౌలర్లు లెంగ్త్‌ను సరిగ్గా అంచనా వేయగలిగితే ఎలాంటి పిచ్‌పై అయినా రాణించగలరు. మరీ డిఫెన్స్ ఆడితే కూడా ఔటయ్యే ప్రమాదం ఉంటుంది. ఎందుకంటే బౌలర్లు స్థిరమైన ప్రదేశాల్లో బౌలింగ్ చేస్తూనే ఉంటారు. మేం మ్యాచ్‌కు ముందు కొన్ని విషయాలను మాత్రమే చర్చించగలం. ఎవరో ఒకరు రిస్క్ తీసుకోవాలి. మరొకరు బిజీ క్రికెట్ ఆడాలని మాత్రమే మాట్లాడుకుంటాం.'అని సితాన్షు కోటక్ చెప్పుకొచ్చాడు.

# ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీ బిడ్స్‌కు రెడీ

## పలువురు స్టార్ ప్లేయర్ల కోసం సిద్ధం




అబుదాబిలో డిసెంబర్ 16న ఐపీఎల్ 2026 మినీ వేలం జరగనుంది. ఇక పలువురు స్టార్ ప్లేయర్ల కోసం.. ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీ బిడ్స్‌కు రెడీ అవుతున్నాయి. అయితే ఈసారి చాలా మంది ఆటగాళ్లు వేలంలోకి వస్తుండగా.. వారిపై భారీ ధర పలికే ఛాన్స్ ఉంది. ఇప్పటివరకూ ఐపీఎల్ చరిత్రలోనే అత్యధిక ధరకు అమ్ముడైన రిషబ్ పంత్ రికార్డును కూడా బద్దలు కొట్టేందుకు.. ఓ ముగ్గురు ప్లేయర్లు లైన్‌లో సిద్ధంగా ఉన్నారు. ఐపీఎల్ 19వ సీజన్ వేలం డిసెంబర్ 16న అబుదాబిలో జరగనుంది. అయితే ఇది మినీ వేలం కావడంతో ఒకే రోజులో క్లోజ్ అవ్వనుంది. కామెరాన్ గ్రీన్ నుండి ఆండ్రీ రస్సెల్ వరకు.. పలువురు స్టార్ ఆటగాళ్ల కోసం ఐపీఎల్ ఫ్రాంచైజీలు భారీ బిడ్లకు సిద్ధమవుతున్నాయి. పంత్ పేరు మీదున్న రూ. 27 కోట్ల రికార్డు కూడా చెరిగే అవకాశం ఉంది. ఈ వేలంలో అందరి కంటే ముందున్న ఆటగాడు.. ఆస్ట్రేలియాకు చెందిన విధ్వంసక ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్. ఐపీఎల్ 2026 మినీ వేలంలోకి కామెరాన్ కూడా రానున్నాడు. ఐపీఎల్ 2024లో ఈ ప్లేయర్‌ని ఆర్సీబీ..ముంబై ఇండియన్స్ నుండి రూ. 17.5 కోట్లకు ట్రేడ్ చేసుకుంది. అయితే ఐపీఎల్ 2025 సీజన్‌లో కామెరాన్ గ్రీన్ గాయం కారణంగా ఆడలేకపోయాడు. కానీ ఈసారి ఫుల్ ఫామ్‌తో తిరిగి వస్తున్నాడు. ఈ క్రమంలో మెగా వేలంలో ఈ ఆటగాడి కోసం ఫ్రాంచైజీల మధ్య గట్టి పోటీ ఉండబోతోంది. కామెరాన్ గ్రీన్‌పై రూ. 25 కోట్ల వరకు బిడ్ పడే అవకాశం ఉంది. ఇక 2014 ఐపీఎల్ నుండి కోల్‌కతా నైట్ రైడర్స్ తరఫున ఆడుతున్న ఆండ్రీ రస్సెల్‌ను..ఈసారి రిలీజ్ చేయడంతో మినీ వేలంలోకి రాబోతున్నాడు. గత సీజన్‌లో ఈ ఆల్‌రౌండర్‌ను మెగా వేలంలో రూ. 12 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకున్నారు. బ్యాట్, బాల్ రెండింటితోనూ మ్యాచ్‌ను మలుపు తిప్పగల సామర్థ్యం ఇతని సొంతం. అందువల్ల ఆండ్రీ రస్సెల్‌పై భారీ బిడ్ పడే అవకాశాలు ఎక్కువగానే ఉన్నాయి. గత సీజన్‌లో చెన్నై సూపర్ కింగ్స్ తరఫున ఆడిన శ్రీలంక ఫాస్ట్ బౌలర్ మతీష పతిరానాను.. ఈసారి విడుదల చేసింది. ఐపీఎల్ 2025లో మతీషను రూ. 13 కోట్లు చెల్లించి రిటైన్ చేసుకున్నారు. ఈ సూపర్ బౌలర్‌కు డెత్ ఓవర్లలో వికెట్లు తీయగల అద్భుతమైన సామర్థ్యం ఉంది. మతీష పతిరానాపై కూడా రూ. 10 కోట్ల వరకు బిడ్ పడే ఛాన్స్ ఉంది.

# ఐపీఎల్ 19వ సీజన్‌కు రంగం సిద్ధం

### అబుదాబిలో డిసెంబర్ 16న వేలం

క్రికెట్ ప్రేమికులకు పండగలాంటి వార్త ఇది. ఎప్పుడెప్పుడా అని ఎదురు చూస్తున్న ఐపీఎల్ 19వ సీజన్‌కు రంగం సిద్ధమైంది. రాబోయే ఐపీఎల్ 2026 కోసం మినీ వేలం వచ్చే నెల జరగనుంది. దీనికి సంబంధించిన తేదీ, వేదిక వివరాలను బీసీసీఐ తాజాగా ప్రకటించింది. ఈసారి వేలాన్ని విదేశాల్లోని అబుదాబిలోని ఎతిహాద్ అరేనాలో డిసెంబర్ 16న నిర్వహించనున్నారు. మినీ వేలానికి ముందు 10 జట్లు కలిసి మొత్తం 173 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకున్నాయి. వీరిలో 49 మంది విదేశీ ఆటగాళ్లు ఉన్నారు. ఫ్రాంచైజీలు కొనుగోలు చేయడానికి ఇంకా 77 స్లాట్‌లు మిగిలి ఉన్నాయి. అన్ని జట్ల పర్సులలో కలిపి మొత్తం రూ.237.55 కోట్ల డబ్బు వేలంలో అందుబాటులో ఉంది. ఐపీఎల్ నిబంధనల ప్రకారం.. ఒక జట్టులో గరిష్ఠంగా 25 మంది ఆటగాళ్లు ఉండవచ్చు. పంజాబ్ కింగ్స్ 21 మందిని, గుజరాత్ టైటాన్స్, ముంబై ఇండియన్స్ చెరో 20 మందిని ఇప్పటికే రిటైన్ చేసుకున్నాయి. ఫ్రాంచైజీల వద్ద మిగిలిన డబ్బు లెక్కల ప్రకారం.. కోల్‌కతా నైట్ రైడర్స్ వద్ద అత్యధికంగా రూ.64.3 కోట్లు ఉన్నాయి. వీరు ఏకంగా 13 మంది ఆటగాళ్లను కొనుగోలు చేయవచ్చు. ఆండ్రే రసెల్, వెంకటేశ్ అయ్యర్ వంటి ఖరీదైన ఆటగాళ్లను కేకేఆర్ విడుదల చేయడం దీనికి కారణం. మరోవైపు, సన్‌రైజర్స్ హైదరాబాద్ పర్స్‌లో రూ.25.5 కోట్లు మిగిలాయి. అయితే ముంబై ఇండియన్స్ మాత్రం అతి తక్కువ మొత్తంతో వేలానికి వెళ్తోంది. ఆ జట్టు వద్ద కేవలం రూ.2.75 కోట్లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ వేలం ద్వారా కేకేఆర్ తమ జట్టును దాదాపు కొత్తగా నిర్మించుకోవడానికి మంచి అవకాశం ఉంది.



# బంగారు పతకానికి కూతవేటు దూరంలో..

### ప్రపంచకప్ ఫైనల్‌లో బాక్సర్ నిఖత్ జరీన్

ప్రపంచ బాక్సింగ్ కప్ 2025 టోర్నీలో భారత మహిళా బాక్సర్ నిఖత్ జరీన్ ఆధిపత్యాన్ని చలాయిస్తుంది. ఇప్పటికే రెండుసార్లు ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచిన నిఖత్ జరీన్.. ఇప్పుడు మరోసారి ఫైనల్‌కు చేరి బంగారు పతకానికి కూతవేటు దూరంలో నిలిచింది. గురువారం జరిగిన పోరులో గెలిచి తుదిపోరుకు చేరడం ద్వారా నిఖత్ జరీన్ పతకాన్ని ఖాయం చేసుకుంది. మహిళల 51 కేజీల విభాగంలో జరిగిన సెమీఫైనల్ మ్యాచ్‌లో బరిలో దిగిన నిఖత్ జరీన్.. ఉజ్బెకిస్థాన్ బాక్సర్ గనీవా గుల్సెవర్‌ను మట్టికరిపించింది. బాక్సింగ్ న్యాయనిర్ణేతలు అందరూ ఆమెను ఏకగ్రీవంగా విజేతగా ప్రకటించారు. దీంతో ప్రపంచ బాక్సింగ్ కప్ 2025 టోర్నీ ఫైనల్లో నిఖత్.. చైనీస్ తైపీకి చెందిన గువో జి జువాన్ తో బంగారు పతకం కోసం పోటీ పడనుంది. ఈ సందర్భంగా తెలంగాణకి చెందిన బాక్సర్ నిఖత్ జరీన్ మాట్లాడింది. "చాలా ఏళ్ల తర్వాత మళ్లీ నాకు మెడల్ దక్కడం హ్యాపీగా ఉంది. రాబోయే రోజుల్లో ఇదే విధంగా ముందుకు సాగుతా. గతంలో సొంత గడ్డపై ప్రపంచ ఛాంపియన్‌గా నిలిచా. ఇప్పుడు ఈ టోర్నీ సెమీఫైనల్‌లో గెలిచి.. ఫైనల్‌లో గోల్డ్ మెడల్ సాధిస్తానని ధీమాగా ఉన్నా"నని నిఖత్ జరీన్ చెప్పుకొచ్చారు. ప్రపంచ బాక్సింగ్ కప్ ఛాంపియన్‌షిప్‌లో ఇప్పటి వరకు ఐదుగురు బాక్సర్లు ఫైనల్ చేరారు. వారిలో 57 కిలోల విభాగం సెమీస్‌లో జాస్మిన్ 5-0తో కజకిస్థాన్‌కు చెందిన సర్సెన్బెక్‌పై నెగ్గింది. 57 కిలోల విభాగంలో జాదుమణి సింగ్, 55 కిలోల విభాగంలో పవన్ బర్త్వాల్, 60 కిలోల విభాగంలో సచిన్ సివాచ్, 70 కిలోల విభాగంలో హితేశ్ గులియా కూడా ఫైనల్లో అడుగుపెట్టారు.

# వన్డే సిరీస్‌కు టీమిండియా కెప్టెన్‌గా రాహుల్!

### దక్షిణాఫ్రికా వన్డేతో రోహిత్, కోహ్లీ పునరాగమనం





భారత్ -దక్షిణాఫ్రికా మధ్య జరుగుతున్న టెస్ట్ సిరీస్ ఉత్కంఠభరితంగా సాగుతోంది. మొదటి టెస్ట్ 30 పరుగుల తేడాతో ఓడిపోయిన తర్వాత, టీమ్ ఇండియా ఇప్పుడు నవంబర్ 22 నుంచి గౌహతిలో రెండో టెస్ట్ ఆడనుంది. దీని తరువాత, రెండు జట్లు నవంబర్ 30 నుంచి ప్రారంభమయ్యే మూడు మ్యాచ్‌ల వన్డే సిరీస్‌లో తలపడనున్నాయి. వన్డే సిరీస్ కోసం బీసీసీఐ ఎలాంటి జట్టును సిద్ధం చేస్తుందో చాలా పేర్లు బయటకు వచ్చాయి. ఈసారి చాలా పెద్ద పేర్ల పునరాగమనం చర్చను మరింత పెంచింది. వన్డే సిరీస్‌కు కెప్టెన్సీ కెఎల్ రాహుల్‌కు దక్కే అవకాశం ఉంది. శుభ్‌మన్ గిల్ గాయం కారణంగా ఆడటం అనుమానంగా ఉంది. అటువంటి పరిస్థితిలో, రాహుల్‌ను కెప్టెన్‌గా నియమించడం దాదాపు ఖాయం. భారత్, దక్షిణాఫ్రికా మధ్య వన్డే మ్యాచ్‌లు నవంబర్ 30, డిసెంబర్ 3, డిసెంబర్ 6 తేదీల్లో జరగనున్నాయి. చాలా కాలం తర్వాత వన్డేల్లో భారత్ ఇద్దరు దిగ్గజ ఆటగాళ్ళు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ ఒకేసారి కనిపించారు. ఆస్ట్రేలియాతో జరిగిన ఇటీవలి వన్డే సిరీస్‌లో రోహిత్ అద్భుత ప్రదర్శన చేశాడు. ప్రారంభ మ్యాచ్‌లో తక్కువ పరుగులు చేసిన తర్వాత, అతను రెండో వన్డేలో అర్ధ సెంచరీ, మూడవ మ్యాచ్‌లో అద్భుతమైన సెంచరీ సాధించి ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డును గెలుచుకున్నాడు. విరాట్ కోహ్లీ కూడా తన క్లాస్‌తో అందరినీ ఆకట్టుకున్నాడు. మొదటి రెండు మ్యాచ్‌ల్లో విఫలమైన తర్వాత, అతను మూడవ వన్డేలో 74 పరుగులు చేసి నాటౌట్‌గా నిలిచి భారత్‌ను గెలిపించాడు. ఛేజింగ్‌లో తనకంటే గొప్పవారు లేరని మరోసారి నిరూపించాడు. దక్షిణాఫ్రికాతో జరిగే మ్యాచ్‌లో ఈ జోడీ జట్టుకు రన్ మెషిన్ అవుతుందని భావిస్తున్నారు. ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్యా ఆసియా కప్‌లో గాయపడిన తర్వాత ఇప్పుడు పూర్తిగా కోలుకున్నాడు. అతని రాక టీమ్ ఇండియా బ్యాలెన్సింగ్‌ను మరింత బలోపేతం చేస్తుంది. హార్దిక్ బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ ముఖ్యమైన పాత్ర పోషిస్తాడు. వేగవంతమైన బౌలర్ జస్ప్రీత్ బుమ్రాకు ఆస్ట్రేలియాతో జరిగిన %ాణ×% సిరీస్‌లో విశ్రాంతి ఇచ్చారు, కాని ఇప్పుడు అతను కూడా వన్డే సిరీస్‌లో తిరిగి రావచ్చు. అతని ఉనికి భారత బౌలింగ్‌కు పదును పెడుతుంది. అదేవిధంగా, దేశవాళీ క్రికెట్‌లో నిరంతరం పరుగులు సాధిస్తున్న రుతురాజ్ గైక్వాడ్‌కు కూడా జట్టులో చోటు దక్కే అవకాశం ఉంది. అతని ఫామ్, స్థిరత్వం జట్టుకు పెద్ద ప్లస్ పాయింట్.




# రజనీకి హెచ్‌టి అత్యున్నత గౌరవం

## 50 ఏళ్ల సినీ ప్రస్థానంపై ఫ్రంట్ పేజీలో ఫోటో



అగ్ర కథానాయకుడు రజనీకాంత్‌కు అరుదైన గౌరవం దక్కింది. ప్రముఖ ఆంగ్ల పత్రిక హిందుస్థాన్ టైమ్స్ ఫ్రంట్ పేజీలో ఆయన ఫొటోను ముద్రించారు. ఈ పత్రిక స్థాపించిన వందేళ్లలో ఇలా ఒక పేజీ మొత్తం హీరో ఫొటోను ముద్రించడం తొలిసారి కావడం విశేషం. రజనీకాంత్ ఇండస్ట్రీకి వచ్చి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా హిందుస్థాన్ టైమ్స్ తలైవాను ఇలా గౌరవించింది. సినీ ఇండస్ట్రీని ఎంతో ప్రభావితం చేసిన వ్యక్తికి ఇలాంటి గౌరవాన్ని కల్పించడం ఆనందంగా ఉందని పత్రిక పేర్కొంది. నవంబర్ 19న పేపర్‌లో రజనీ ఫొటో చూసి పాఠకులు ఆశ్చర్యపోయారు. ఇది ఆయనకు ఇచ్చిన గొప్ప గౌరవం అంటూ ఆనందం వ్యక్తంచేశారు. దీనిపై రజనీకాంత్ కూడా స్పందించారు. అద్భుతమైన సర్‌ప్రైజ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. తన హృదయం ఆనందంతో నిండిపోయిందన్నారు. తనపై చూపుతోన్న ప్రేమాభిమానులకు ధన్యవాదాలు తెలిపారు. 1975లో 'అపూర్వ రాగంగళ్'తో సినీ రంగప్రవేశం చేసిన రజనీకాంత్ ఎన్నో హిట్ సినిమాల్లో నటించి తన స్టైల్‌తో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. ఈ నెలలో గోవా వేదికగా జరగనున్న 56వ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఇండియా (ఇఫి - 2025) ముగింపు వేడుకల్లో రజనీకాంత్‌ను సన్మానించనున్నారు.

# కళ్యాణి ప్రియదర్శి కొత్త చిత్రం ప్రారంభం



కళ్యాణీ ప్రియదర్శన్ ఇవాళ మలయాళ చిత్ర సీమలో స్టార్ హీరోయిన్. అగ్ర కథానాయకుల సినిమాలను మించి పోయి... ఆమె నటించిన 'లోకా' పార్ట్ వన్ మూడు వందల కోట్లకు పైగా గ్రాస్ ను వసూలు చేసింది. దీంతో ఒక్కసారిగా సెట్స్ మీద ఉన్న ఆమె సినిమాలకు క్రేజ్ పెరిగిపోయింది. ప్రస్తుతం కార్తీ సరసన 'మార్షల్' సినిమాలోనూ, 'జయం' రవి 'జీనీ'లోనూ ఆమె నటిస్తోంది. అలానే 'లోకా' మూవీ సక్సెస్ తర్వాత కళ్యాణీ ప్రియదర్శన్ తో సినిమా తీయడానికి చాలామంది మేకర్స్ తహతహలాడుతున్నారు. ఇదిలా ఉంటే... పొటెన్షియల్ స్టూడియోస్ సంస్థ తన ఏడో సినిమాను కళ్యాణ్ ప్రియదర్శన్ తో మొదలు పెట్టింది. గతంలో 'మాయ, మానగరం, మాన్ స్టర్, తానక్కరన్, ఇరుగపాత్రు, బ్లాక్' వంటి విజయవంతమైన సినిమాలను ఈ నిర్మాణ సంస్థ రూపొందించింది. ఈ సినిమాలో 'నాన్ మహానల్లా' ఫేమ్ దేవదర్శిని, వినోద్ కిషన్ కీలక పాత్రలు పోషించబోతున్నారు. ఈ మూవీతో ధీరవియం ఎస్.ఎన్. దర్శకుడిగా పరిచయం అవుతున్నాడు. ప్రవీణ్ భాస్కర్, శ్రీకుమార్ దీనికి దర్శకుడితో కలిసి స్క్రీన్ ప్లే, సంభాషణలు అందిస్తున్నారు. జస్టిన్ ప్రభాకరన్ సంగీతం అందిస్తుండగా, గోకుల్ బెనోయ్ సినిమాటోగ్రాఫర్ గా వ్యవహరిస్తున్నారు. ఎస్.ఆర్. ప్రకాష్ బాబు, ఎస్.ఆర్. ప్రభు, పి. గోపీనాథ్, తంగప్రభహరన్ ఆర్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ చెన్నైలో పూజా కార్యక్రమాలతో బుధవారం ప్రారంభమైంది. ఈ చిత్రానికి సంబంధించిన మరిన్ని అప్‌డేట్స్ త్వరలోనే ప్రకటించనున్నారు.

# మార్ఫింగ్ ఫోటోలతో నష్టం

## ఆందోళన వ్యక్తం చేసిన నటి కీర్తి సురేశ్

తన పేరుతో ఆన్‌లైన్‌లో సర్కులేట్ అవుతున్న ఎఐ మార్ఫింగ్ చిత్రాలపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసింది అగ్ర కథానాయిక కీర్తి సురేష్. డీప్‌ఫేక్ టెక్నాలజీ ద్వారా రూపొందించబడిన ఈ నకిలీ ఫోటోలు తనను మానసికంగా బాధిస్తున్నాయని కీర్తి తెలిపింది. ఈ సందర్భంగా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ పెట్టింది. మార్ఫింగ్ చిత్రాలు నా మనసుకి చాలా బాధ కలిగించడమే కాకుండా.. చాలా విసుగు పుట్టిస్తున్నాయి. ఈ కృత్రిమ మేధస్సుతో క్రియేట్ నకిలీ చిత్రాలు ఎంత నమ్మేలా ఉన్నాయంటే వాటిని చూసినప్పుడు నిజంగానే నేను అలా ఫోజు ఇచ్చానా? అని తనకు తాను ప్రశ్నించుకునే పరిస్థితి వచ్చిందని కీర్తి పేర్కొన్నారు. ఇది ఎఐ సాంకేతికత ఎంత ప్రమాదకరంగా మారిందో తెలియజేస్తుందని కీర్తి తెలిపారు. ఎఐ సాంకేతికత సామర్థ్యాలు నానాటికీ పెరుగుతున్నాయని వీటిని నియంత్రించడం కష్టంగా మారుతోందని కీర్తి సురేష్ ఆందోళన వ్యక్తం చేశారు. తమ అనుమతి లేకుండా తమ ఇమేజ్‌లను దుర్వినియోగం చేస్తున్న వారిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైన ఉందని. ఈ సమస్య కేవలం సినీ పరిశ్రమకు మాత్రమే పరిమితం కాలేదని సోషల్ మీడియా, డిజిటల్ ప్లాట్‌ఫామ్‌లలో ఉండే ఎవరికైనా ఇది ముప్పుగా పరిణమించే అవకాశం ఉందని కీర్తి హెచ్చరించారు. ఇక కీర్తి సురేష్ ఆవేదనకు మద్దతుగా నటి ఆండ్రియా జెరెమియా కూడా ఎఐ వల్ల కలిగే నష్టాల గురించి మాట్లాడారు. నటులకే కాదు, సామాన్య ప్రజలకు కూడా ఎఐ సమస్యగా మారుతోంది. రష్మిక మందన్న, సమంత వంటి పలువురు నటీమణులు కూడా ఇలాంటి డీప్‌ఫేక్ లేదా మార్ఫింగ్ చిత్రాల బారిన పడ్డారు. ఇప్పుడు కీర్తి సురేష్ కూడా దీనిపై గళం విప్పడం, ఎఐ దుర్వినియోగం పై మరింత కఠినమైన చట్టాలు తీసుకురావాల్సిన అవసరాన్ని సూచిస్తోంది.

# నేడు థియేటర్లలోకి అల్లరి నరేశ్ 12ఎ రైల్వే కాలనీ



టాలీవుడ్ యాక్టర్ అల్లరి నరేశ్ కాంపౌండ్ నుంచి వస్తోన్న థ్రిల్లర్ ప్రాజెక్ట్ '12ఎ రైల్వే కాలనీ'. నాని కాసరగడ్డ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో డాక్టర్ కామాక్షి భాస్కర్ల హీరోయిన్‌గా నటిస్తుంది. ఈ చిత్రం 21న శుక్రవారం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే అల్లరి నరేశ్ టీం ప్రమోషన్స్‌లో బిజీగా ఉంది.కాగా ఈ సస్పెన్స్ థ్రిల్లర్ ఇంకా థియేటర్లలోకి రాకముందే ఓటీటీ పార్ట్‌నర్‌ను ఫిక్స్ చేసుకుంది. ఈ మూవీ ఓటీటీ రైట్స్‌ను పాపులర్ ఓటీటీ ప్లాట్‌ఫాం అమెజాన్ ప్రైం వీడియో భారీ మొత్తానికి దక్కించుకున్నట్టు టాలీవుడ్ సర్కిల్ సమాచారం. థియాట్రికల్ రన్ తర్వాత మేకర్స్ ఓటీటీ రిలీజ్ డేట్‌పై క్లారిటీ ఇవ్వనున్నారు. 12ఎ రైల్వే కాలనీలో సాయికుమార్, వైవా హర్ష, గెటప్ శ్రీను, సద్దాం, గగన్ విహారి, అనిష్ కురువిల్లా, మధుమణి కీలక పాత్రలు పోషిస్తున్నారు. భీమ్స్ సిసిరోలియో సంగీతం అందిస్తున్నాడు. శ్రీనివాస సిల్వర్ స్క్రీన్ బ్యానర్‌పై శ్రీనివాస్ చిట్టూరి నిర్మిస్తున్న ఈ మూవీకి 'పొలిమేర', 'పొలిమేర 2' ఫేం డాక్టర్ అనిల్‌విశ్వనాథ్ కథ, స్క్రీన్‌ప్లే, సంభాషణలు సమకూరుస్తున్నారు. క్కువగా కామెడీ సినిమాలెందుకు చేయడం లేదని ప్రమోషన్స్‌లో అల్లరి నరేశ్‌ను ప్రశ్నించగా .. దీనికి అల్లరి నరేశ్ స్పందిస్తూ.. కామెడీ సినిమాలు తీయాలంటే ఇప్పుడు చాలా కష్టతరమైన పరిస్థితులు ఉన్నాయి. మేం ఒకవేళ ఇప్పుడు కితకితలు చేస్తే.. బాడీ షేమింగ్‌తో సినిమాను పక్కన పెట్టేస్తారు. ఇప్పుడు కొన్ని విషయాలు చాలా సున్నితంగా మారాయి. కొంతమంది మనోభావాలు దెబ్బతినే అవకాశముంది. ఈ రోజుల్లో మనం కలర్, బరువుతోపాటు ఇతర సున్నిత అంశాలపై మాట్లాడకూడదన్నాడు. ప్రేక్షకుల అభిరుచి ప్రతీ పది సంవత్సరాల కోసారి మారుతూ వస్తుంది. నేను గతంలో రైమింగ్ డైలాగ్స్, కౌంటర్స్‌తో సాగేకామెడీ సినిమాలు చేసేవాడిని. సుడిగాడు స్పూఫ్ సినిమా.ప్రేక్షకులు కూడా ప్రతీ కంటెంట్‌పై స్పూఫ్స్ చేస్తూ వాటిని సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. జోకులు ఖచ్చితంగా ఆర్గానిక్‌గా ఉండాలి. వాటిని సోషల్ మీడియా మీమ్స్‌ను నుంచి అస్సలు కాపీ చేయొద్దు. జనాలు ఇప్పుడు ఆర్గానిక్‌గా ఉండే సెన్సిబుల్ కామెడీని ఆశిస్తున్నారని చెప్పుకొచ్చాడు అల్లరి నరేశ్.

# చిరాకు పుట్టిస్తున్న ప్రీరిలీజ్ ఈవెంట్లు

## అవసరానికి మించి పొగడ్తలు

## అవసరమా : నటుడు, దర్శకుడు రవిబాబు



తనకు సినిమాలు మార్కెటింగ్ చేసుకోవడం రాదని నటుడు, దర్శకుడు రవిబాబు తెలిపారు. ప్రీరిలీజ్ ఈవెంట్‌లు చిరాకు తెప్పిస్తాయన్నారు. అలాంటి ఈవెంట్‌లు పెట్టి నటీనటులను అవసరానికి మించి పొగుడుతూనే ఉంటారని అలా ఎందుకు చేస్తారో ఇప్పటికీ తనకు అర్థం కాదన్నారు. అందుకే తాను ఈవెంట్‌లకు రానని చెప్పారు. కొన్ని సినిమాల్లో నన్ను విలన్‌గా చూసినవారు ఇప్పటికీ నేను ఎదురుగా కనిపిస్తే భయంతో వెళ్లిపోతున్నారు. సినిమాలు ప్రేక్షకులపై అంతగా ప్రభావం చూపుతాయి. అందుకే సున్నితమైన అంశాలను తెరకెక్కించేటప్పుడు మరింత జాగ్రత్త వహించాలని రవిబాబు చెప్పారు. తనకు మార్కెటింగ్ చేసుకోవడం తెలియదని దర్శకుడు రవిబాబు అన్నారు. తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ కొన్ని ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. హాస్యం కూడా ప్రాంతాన్ని బట్టి మారుతుందన్నారు. అందుకే తాను ఎక్కువగా విజువల్స్‌కు ప్రాధాన్యం ఉండేలా చూస్తానన్నారు. 'అవును సినిమాలో ఆ హీరోయిన్ పెద్ద ఇబ్బందుల్లో పడుతుంది. దాన్ని విజువల్‌గా ఎలా చూపించాలి అని ఆలోచించి.. ఏనుగు పెద్ద జంతువు కాబట్టి ఏనుగంత ప్రాబ్లమ్‌లో హీరోయిన్ ఉంది అని చెప్పడం కోసం పోస్టర్ చేయించా. ఆ పోస్టర్ చూసి ఒక వ్యక్తి నాకు ఫోన్ చేసి తిట్టాడు. ఏనుగు ఉందని పిల్లల్ని తీసుకొని సినిమాకు వెళ్తే సినిమాలో ఏనుగు లేదన్నాడు. ఆయనకు సారీ చెప్పి పెట్టేశాను. ఈ సినిమా చూసి మరో మహిళ ఫోన్ చేశారు. శరీరం లేని వ్యక్తి, కళ్లకు కనిపించని వ్యక్తి హీరోయిన్‌ను ఎలా కలవాలని అనుకుంటాడు అని నాతో వాదించారు. ఆమెకు నేను ఆ సినిమా కథే అది అని వివరించలేకపోయాను'. 'ప్రేక్షకులు మనం తీసే సినిమాలను క్షుణ్ణంగా పరిశీలిస్తారు. ప్రతి విషయంలోనూ జాగ్రత్తలు పాటించాలి.

Editor, Publisher & Owner by Reddy Shekar,3-184, venkatapur, (m) venkatapur, mulugu dist, 506352, Printed at 16-48 SS Printers, (m) mulugu, mulugu. RNI No. TELTEL/2021/86151, E Mail : teenmaardesk@gmail.com, Cell : 9966847463